

**A.P.J. ABDUL KALAM**
**(1931 - 2015)**

**Avul Pakir Jainulabdeen Abdul Kalam** was born on 15 - 10 - 1931 at Rameshwaram in Tamilnadu. He studied Physics and Aerospace Engineering. He is fondly called as the 'Missile Man of India' for his work on the development of 'Ballistic Missile' and launch Vehicle Technology. His notable works are 'Wings of Fire', 'India 2020', 'Ignited Minds', 'Indomitable Spirit'. He was awarded 'Bharata Ratna', 'Padma Vibhushan'. He died on 27-07-2015 in Shillong.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



**State Council of Educational Research and Training**
**Andhra Pradesh**

https://amaravathiteacher.com

# Our World
## మన ప్రపంచం

**3**

ENVIRONMENTAL STUDIES

Free distribution by Samagra Shiksha, Government of Andhra Pradesh

**Semester (సెమిస్టర్) - 1**



https://amaravathiteacher.com

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

सत्यमेव जयते

# CONSTITUTION OF INDIA

**Preamble**

WE, THE PEOPLE OF INDIA, having
solemnly resolved to constitute India into a
SOVEREIGN SOCIALIST SECULAR DEMOCRATIC REPUBLIC
and to secure to all its citizens:
JUSTICE
Social, economic and political;
LIBERTY
of thought, expression, belief, faith and worship;
EQUALITY
of status and of opportunity; and to
promote among them all
FRATERNITY
assuring the dignity of the individual and the unity and
integrity of the Nation;
IN OUR CONSTITUENT ASSEMBLY
this twenty-sixth day of November, 1949, do
HEREBY ADOPT, ENACT AND GIVE TO
OURSELVES THIS CONSTITUTION

## భారత రాజ్యాంగం - పౌర విధులు

1. రాజ్యాంగమునకు బద్ధుడై వుండుట, దాని ఆదర్శాలను, సంస్థలను, జాతీయ పతాకమును,జాతీయ గీతమును గౌరవించుట;
2. జాతీయ స్వాతంత్ర్య పోరాటమునకు స్ఫూర్తినిచ్చిన ఉన్నతాదర్శములను మనస్సునందు ఉంచుకొని వాటిని అనుసరించుట;
3. భారత సార్వభౌమత్వం, ఐక్యత, అఖండతను సమర్థించుట మరియు సంరక్షించుట.
4. దేశమును రక్షించుట మరియు కోరినపుడు జాతికి సేవ చేయుట;
5. భారత ప్రజల మధ్య మత, భాష, ప్రాంతీయ, వర్గ వైవిధ్యములను అధిగమించి, సామరస్యమును, సోదర భావమును పెంపొందించుట, స్త్రీల గౌరవం తగ్గించు ఆచారములను విడనాడుట;
6. మన ఉమ్మడి సంస్కృతినీ, సుసంపన్న సంప్రదాయాలను గౌరవించి రక్షించుట;
7. అడవులు, సరస్సులు, నదులు, అడవి జంతువులతో సహా ప్రాకృతిక పరిసరాలను కాపాడి అభివృద్ధి చేయుట మరియు సమస్త జీవుల యెడల కరుణార్ద్రత కలిగి వుండుట.
8. శాస్త్రీయ దృక్పథాన్ని, మానవతావాదాన్ని, జిజ్ఞాసను, సంస్కరణ తత్వాన్ని పెంపొందించుకొనటం;
9. ప్రజల ఆస్తిని సంరక్షించుట, హింసను విడనాడుట;
10. ప్రయత్నాలు, సాధనల ఉన్నతస్థాయిలను నిరంతరం అందుకొనునట్లుగా వైయక్తిక, సమిష్టి కార్య రంగాలన్నింటిలో శ్రేష్ఠత కోసం, కృషి చేయుట ప్రాథమిక కర్తవ్యమై వుండవలెను.
11. ఆరు నుండి పద్నాలుగు సంవత్సరముల వయస్సు కలిగిన బాలునికి లేదా బాలికకు తల్లి తండ్రి లేదా సంరక్షకునిగావున్న వ్యక్తి తనబిడ్డ లేదా సందర్భానుసారము తన సంరక్షితునికి విద్యార్జనకు అవకాశములు కల్పించవలెను.

(అధికరణం 51 A)

## విద్యాహక్కు చట్టం

6 నుండి 14 సంవత్సరముల పిల్లలందరికి ఉచిత నిర్భంద ఎలిమెంటరీ విద్యనందించడానికి ఉద్దేశించబడినవి. ఇది ఏప్రిల్ 1, 2010 నుండి అమల్లోకి వచ్చింది.

**చట్టంలోని ముఖ్యాంశాలు:**

- పిల్లలందరికి అందుబాటులో పాఠశాలలను ఏర్పాటుచేయాలి.
- పాఠశాలలకు మౌలిక వసతులను కల్పించాలి.
- పిల్లలందరిని వయస్సుకు తగిన తరగతిలో చేర్పించాలి.
- వయస్సుకు తగ్గ తరగతిలో చేర్చిన తర్వాత తోటి వారితో సమానంగా ఉండటానికి ప్రత్యేకశిక్షణ ఇప్పించాలి.
- ప్రత్యేక అవసరాలు కల్గిన పిల్లలకు సాధారణ పిల్లలతోపాటు విద్యకొనసాగించడానికి తగువసతులు ఏర్పాట్లు చేయాలి.
- బడిలో చేర్చుకోడానికి ఎలాంటి పరీక్షలు నిర్వహించరాదు. ఎటువంటి రుసుము, చార్జీలు వసూలు చేయరాదు.
- బడిలో చేరిన పిల్లల పేరు తీసివేయడం, అదే తరగతిలో కొనసాగించడం చేయరాదు.
- పిల్లల్ని శారీరకంగా, మానసికంగా హింసించరాదు.
- వయస్సు నిర్ధారణ పత్రం, ఇతర ధృవీకరణ పత్రాలు లేవనే కారణం చేత పిల్లలకు బడిలో ప్రవేశాన్ని నిరాకరించరాదు.
- తగిన అర్హతలున్న వారిని మాత్రమే ఉపాధ్యాయులుగా నియమించాలి.
- పిల్లలు నిర్దేశించిన సామర్థ్యాలు సాధించేలా బోధనాభ్యసనం, మూల్యాంకనం ఉండాలి.
- ఎలిమెంటరీ విద్య పూర్తయ్యేవరకు పిల్లలకు ఎలాంటి బోర్డు పరీక్షలు నిర్వహించరాదు.
- పద్నాలుగు సంవత్సరాలు పూర్తయినప్పటికినీ, ఎలిమెంటరీ విద్య పూర్తయ్యేవరకు పాఠశాలలో పిల్లలు కొనసాగవచ్చును.
- బలహీన వర్గాలకు, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న బృందాలకు చెందిన పిల్లలు ఏ విధమైన వివక్షతకు గురికాకుండా చూడాలి.
- రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలకు అనుగుణంగా, విద్యార్థులను భయం, ఆందోళనకు గురిచేయని రీతిలో వారి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడే పాఠ్యప్రణాళిక రూపొందించాలి.

https://amaravathiteacher.com

# ENVIRONMENTAL STUDIES

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

## Class - 3 (Semester - 1)

## Textbook Development Committee

Sri. **S. Suresh Kumar** IAS
Commissioner of School Education & State Project Director, SS, AP, Amaravati.

Smt. **Vetriselvi. K** IAS
Special Officer, English Medium Project, O/o CSE-AP, Amaravati.

Dr. **B. Pratap Reddy** MA., B.Ed., Ph.D.
Director, SCERT, AP, Amaravati.

Sri **K. Ravindranath Reddy** MA., B.Ed.
Director, Govt. Textbook Press, AP, Amaravati.

## Editors

Dr. **K. N. Shoba** M.A., M.Phil., Ph.D (English), M.A. (Edu.)
Asst. Professor, Anna University, Chennai.

Dr. **E. Uday Bhaskar Reddy** Prof. (Retd.)
Andhra University, Visakhapatnam.

Dr. **K. Sreeramulu** Prof. (Retd.)
Head of the Dept. of Zoology,
VSR & NVR College, Nagarjuna University.

Dr. **D. Gopala Krishna** Principal (Retd.)
IASE, Rajamahendravaram.

Dr. **N. Upendar Reddy** Prof. (Retd.)
SCERT, Hyderabad.

Dr. **V.V.S. Naidu** Prof.
Sciences and Humanities,
SGEC, Narsapur, West Godavari District.

Dr. **Suman Bandi** Prof.
Regional Institute of English, Bangalore.

Dr. **R. Pardhasaradhi**
Associate Professor and Head,
Sri Y.N. College, Narsapur.

Dr. **G. Chenna Reddy** Associate Prof.
Acharya Nagarjuna University, Guntur.

Dr. **P. Vinay Kumar** Principal,
DIET, Angaluru, Krishna (Dt.).

Dr. **M. Sai Kiranmayi**
Head Training Department
SGEC, Narsapur, West Godavari District.

Dr. **V. Raghava Rao** Lecturer (Retd.)
APRJC, Hyderabad.

**Published by Samagra Shiksha, Government of Andhra Pradesh, Amaravati.**



https://amaravathiteacher.com

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books
© Government of Andhra Pradesh, Amaravati

*First Published 2020*
*New Impressions - 2021, 2022, 2023*

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copy right holder of this book is the Commissioner of School Education, Amaravati, Andhra Pradesh.

This book has been printed on 70 G.S.M. SS Maplitho
Title Page 200 G.S.M. White Art Card

**Free distribution by Samagra Shiksha, Government of Andhra Pradesh**

Printed in India
at the A.P. Govt. Text Book Press
Amaravati
Andhra Pradesh


https://amaravathiteacher.com

## Co-ordinators

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

Dr. **T. V. S. Ramesh** M.Sc., M.Ed., Ph.D.
Dept. of C&T, SCERT, AP.

Sri **D. David** M.Sc., M.A., M.Ed.
Assessment Cell, SCERT, AP

Smt. **S. Umamaheswari** M.Sc., B.Ed.
Digital Education, SCERT, AP

## Authors

Sri. **M. Hari Prasad** SA (BS),
ZPHS, Giddaluru, Kurnool District

Smt. **S. Umamaheswari** M.Sc., B.Ed.
Digital Education, SCERT, AP

Smt. **K. Sabitha Lakshmi** SA
ZPHS, Kannurupalem, Visakhapatnam

Sri. **B. Swarna Kumar** SGT
MPPS, Kattamuru, Peddapuram (M), East Godavari District

Sri. **K. Kishore Kumar** SGT
MPPS, M-Pattapupalem, Kothapatnam (M), Prakasam District

Smt. **V. Santhamani** SGT
RJBMPLS, CPS, Eluru, West Godavari District

Smt. **Ch. Usha Rani** SGT
SUGME School, Gollapalli, Bobbili (M), Vijayanagaram District

Sri. **G. Hitler** SGT
MPPS, Indira Colony, Dachepalli, Guntur District

Sri. **L. Venkatachalam** SGT
MPPS, PNP Colony, Palasa (M), Srikakulam District

## Illustrators

**Uttam**
Sri. **P. Ramachandra Rao,** MPPS, Jakeru, Vizianagaram District
Sri. **T. Kalidasu,** ZPHS, Vepagunta, Visakhapatnam

## DTP & Designing

**Star Media Services,** Hyderabad.
Sri. **A. Ramaraju,** Lasya Graphics, Vijayawada.


https://amaravathiteacher.com

# Foreword

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

The Government of Andhra Pradesh has unleashed a new era in school education by introducing extensive curricular reforms from the academic year 2020-21. The Government has taken up curricular reforms intending to enhance the learning outcomes of the children with focus on building solid foundational learning and to build up an environment conducive for an effective teaching-learning process. To achieve this objective, special care has been taken in designing the textbooks to achieve global standards.

As a part of the curricular reform, in order to ensure quality transaction of textbooks, handbooks are given to teachers with elaborate lesson plans for better pedagogical techniques. For the practice of the students, workbooks are given which will reinforce the learning in the classroom. Parental handbooks are prepared to impart awareness regarding the teaching-learning process to the parent community. QR codes are incorporated in the beginning of each lesson to enable learning outside the classroom.

Semester system is going to be implemented from this academic year for 1 to 5 classes. Environmental studies textbooks have been developed in bilingual approach. In this textbook, eleven lessons have been incorporated on various themes like Family, Plants and Animals around us, Our body, Food, Water, Shelter, Travel, Relations, Games and Recreations etc. In order to reinforce the concepts, several projects and activities are given to inculcate scientific temperament. Questions are framed for each lesson to recapitulate the conceptual understanding and to achieve competencies required for project work, drawings and model makings. Each lesson is provided with eye catching illustrations to engage the children. The key concepts of the lessons are included under key words and the salient features of the lessons are given under the title "What we have learnt " for the review of the important concepts. An effort has been made to relate the scientific concepts with the real-life events thereby developing and promoting scientific temperament.

We are grateful to Honourable Chief Minister Sri.Y.S. Jagan Mohan Reddy for being our source of inspiration to carry out this extensive reform in the education department. We extend our gratitude to Sri Botcha Satyanarayana, Honourable Minister of Education for striving towards qualitative education. Our special thanks to Sri. Budithi Rajsekhar, IAS, Special Secretary, School Education, Sri. S. Suresh Kumar, IAS, Commissioner of School Education & State Project Director, SS, Smt. Vetriselvi.K, IAS, Special Officer, English Medium Project for their constant motivation and guidance.

We convey our thanks to the textbook writers who studied curriculum from Chicago to Singapore and recommended best practices across the globe to reach global standards. Our heartfelt thanks to NCERT, SCERT of Kerala, Tamilnadu and Karnataka in designing the textbooks. We also thank our textbook writers, editors, artists and layout designers for their contribution in the development of this textbook. We invite constructive feedback from the teachers and parents in further refinement of the textbook.

**Dr. B. Pratap Reddy**
*Director*
*SCERT – Andhra Pradesh*



https://amaravathiteacher.com

# Instructions to the Teachers

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

- Children should understand, observe, explore and love their environment. Hence, the text book on Environmental studies at primary level is given the title 'Our World'.
- The syllabus and lessons are written according to the context of our Andhra Pradesh State and the themes based on the learning outcomes of the National Council For Educational Research And Training (NCERT).
- The contents of the lessons are prepared on the themes family, plants and animals, food and water, where do we live, communication and transport, our traditions and cultures and our universe.
- There are eleven lessons under seven themes. Each lesson is enriched with colourful pictures to make children understand the concepts better.
- Every lesson starts with either a real life situation or child experiences. It give opportunity to hands on experience.
- Children are encouraged to talk about the concepts and their experiences in the classroom.
- Activities are designed in such a way that the children observe and explore their surroundings, discuss with their friends, family members, elders and collect the information, tabulate the data, do experiments, participate in activities and projects.
- This textbook focuses mainly on the processing skills. Hence whole classroom, groups or individual activities, logos and Q.R codes are also given to specify the different activities . The cat logo poses a question for children to observe their surroundings and the practices to be followed. The bird logo comes up with certain suggestions and practices children can do.
- Exercises are given not only to know what children have learnt, but also to exhibit and express their creativity, experiences and thoughts. So all children should be given a chance to participate in the activities.
- In each lesson there is an activity 'Let us do', to give scope for children to explore. Children should do these activities either individually or in a group.
- There is another activity by the title 'Think and Discuss.' A scope is provided for the children to think and discuss them with teachers or elders. Children should identify them independently.
- 'Key words' are given at the end of each lesson. These are the important concepts of the lesson. Children's conceptual understanding should be evaluated with the key words. Salient features of the lesson are given by the title 'What we have learnt'. Children should be made to read these features. These are given to review the concept.
- In each and every lesson, the activities are incorporated keeping in view the Continuous and Comprehensive Evaluation (C.C.E).
- Teacher should note down the progress of children based on the competencies achieved.
- If 80% of the children can do this, then only the next lesson should be taken up and remedial coaching should be conducted for those children lagging behind.



https://amaravathiteacher.com

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

# Our National Anthem | జాతీయ గీతం

Jana-gana-mana-adhinayaka jaya he
Bharata-bhagya-vidhata
Panjaba-Sindhu-Gujarata-Maratha
Dravida-Utkala-Banga
Vindhya-Himachala-Yamuna-Ganga
uchchala-jaladhi-taranga
Tava Subha name jage,
tave subha asisa mage,
gahe tava jaya-gatha.
Jana-gana-mangala-dayaka jaya he
Bharata-bhagya-vidhata.
Jaya he, Jaya he, Jaya he,
jaya jaya jaya jaya he.

*- Rabindranath Tagore*

జనగణమన అధినాయక జయహే!
భారత భాగ్యవిధాతా!
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కళ, వంగా!
వింధ్య, హిమాచల, యమునా, గంగా!
ఉచ్ఛల జలధి తరంగా!
తవ శుభనామే జాగే!
తవ శుభ ఆశిష మాఁగే
గాహే తవ జయగాథా!
జనగణ మంగళదాయక జయహే!
భారత భాగ్య విధాతా!
జయహే! జయహే! జయహే!
జయ జయ జయ జయహే!!

*– రవీంద్రనాథ్ ఠాగూర్*

# Pledge | ప్రతిజ్ఞ

India is my country. All Indians are my brothers and sisters.
I love my country and I am proud of its rich and varied heritage.
I shall always strive to be worthy of it.
I shall give my parents, teachers and all elders respect,
and treat everyone with courtesy. I shall be kind to animals.
To my country and my people, I pledge my devotion.
In their well-being and prosperity alone lies my happiness.

*- Pydimarri Venkata Subba Rao*

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరూ నా సహోదరులు.
నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం.
దీనికి అర్హత పొందడానికై సర్వదా నేను కృషి చేస్తాను.
నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.
జంతువులపట్ల దయతో ఉంటాను.
నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.
వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

*– పైడిమర్రి వెంకట సుబ్బారావు*



https://amaravathiteacher.com
https://amaravathiteacher.com

# Learning Outcomes - Academic Standards

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

The Learning outcomes - academic standards to be achieved through the Class - 3 Text book 'Our World' have been given below. These should be achieved by the end of the academic year. The Teaching-Learning process should be carried out with the inclusion of these standards. The following processing skills should be developed among the children.

1) **Conceptual Understanding :** Children should understand the different concepts given in the 11 lessons of this text book. They should compare these with their real life experiences. They should be able to give examples, say similarities and differences, classify, explain and tell the reasons.

2) **Questioning and Hypothesis:** Children should be able to question about the surroundings, situations and incidents they have seen and observed.

3) **Doing and Explaining:** Children should be able to do smaller and simpler experiments and explain the concepts. They should be able to tell the sequence of the steps of the experiment and the things that are used.

4) **Information Skills - Projects :** Children should grasp, note, tabulate and analyze the things by observation, reading and discussing with others. They should be able to infer the analysis and do the generalization. They should participate actively in the projects. Projects should be exhibited and explained by them in the class.

5) **Drawing and Model Making:** Children should be able to explain the concepts by drawing and colouring the pictures and by making models.

6) **Appreciation:** Good attitudes should be developed among the children. They should recognize and appreciate the greatness of animals, birds, plants and people of their society. The values like kindness, co-operation, working together etc., should be inculcated. They should be able to identify and appreciate the diversities of the surroundings and society. They should be able to appreciate different food habits, life styles, cultures and traditions. Personal hygiene, good food habits, doing the personal work by themselves, helping the elders and children with special needs should be encouraged.



https://amaravathiteacher.com

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

# విద్యా ప్రమాణాలు - అభ్యసన ఫలితాలు

3వ తరగతి పాఠ్యపుస్తకం "మన ప్రపంచం" ద్వారా సాధించాల్సిన విద్యా ప్రమాణాలు కింద ఇవ్వబడ్డాయి. విద్యా సంవత్సరం పూర్తయ్యే సరికి విద్యార్థులు వీటిని సాధించాలి. ఈ విద్యా ప్రమాణాలకు అనుగుణంగా బోధనాభ్యసన ప్రక్రియలు చేపట్టాలి. ఈ కింద ఇవ్వబడిన నైపుణ్యాలు పిల్లలలో అభివృద్ధి చేయాలి.

1) **విషయావగాహన :** పిల్లలు పాఠ్యపుస్తకంలోని వివిధ భావనలను అర్థంచేసుకొని, నిజజీవిత సంఘటనలతో పోలుస్తారు. వారు నేర్చుకున్న భావనలకు ఉదాహరణలు ఇవ్వడం. పోలికలు బేధాలు చెప్పడం. వర్గీకరించడం, కారణాలను వివరించడం చేస్తారు.

2) **ప్రశ్నించడం-పరికల్పనలు చేయడం :** పిల్లలు తాము పరిశీలించిన పరిసరాలలోని పరిస్థితులను, సంఘటనలను గురించి ప్రశ్నిస్తారు, ఏమి జరుగుతుందో ఊహిస్తారు.

3) **ప్రయోగాలు చేయడం :** పిల్లలు సరళమైన ప్రయోగాలుచేసి వాటి ద్వారా భావనలను అవగాహన చేసుకుంటారు, వివరిస్తారు. ప్రయోగం చేయుటకు ఉపయోగించిన పరికరాలను, విధానాన్ని వివరిస్తారు, జాగ్రత్తలు పాటిస్తారు.

4) **సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టు పనులు :** పిల్లలు పరిశీలించడం, చదవడం, చర్చించడం ద్వారా సమాచారాన్ని సేకరించడం, నమోదుచేయడం, పట్టిక రూపంలోకి మార్చడం, విశ్లేషించడం చేస్తారు. హేతుబద్ధంగా విశ్లేషించి సాధారణీకరిస్తారు. ప్రాజెక్టు పనులలో చురుకుగా పాల్గొంటారు. వారు చేసిన ప్రాజెక్టులను తరగతిగదిలో ప్రదర్శించి వివరిస్తారు.

5) **బొమ్మలు గీయడం - నమూనాలు చేయడం :** పిల్లలు వారు నేర్చుకున్న భావనలకు చిత్రాలను గీసి రంగులు వేయుట ద్వారా వివరిస్తారు. వివిధ రకాల సామగ్రిని ఉపయోగించి నమూనాలు తయారుచేస్తారు. పిల్లలు వారి తరగతిగది, పాఠశాల, వారు నివసించే వీధి, గ్రామం మొదలైన పటాలు గీయ గలరు. వారు పటాలలోని చిహ్నాల ద్వారా సమాచారాన్ని గ్రహిస్తారు, వివరిస్తారు.

6) **ప్రశంస :** పిల్లలలో మంచి వైఖరులు అభివృద్ధి చేయాలి. వారు తమ చుట్టూ ఉన్న జంతువులు, పక్షులు, మొక్కలు, సంఘంలోని మనుషుల యొక్క గొప్పతనాన్ని గుర్తించి ప్రశంసిస్తారు. దయ, సహకారం, కలిసి పని చేయటం వంటి విలువలను పొందుతారు. సంఘం, పరిసరాలలోని భిన్నత్వాలను గుర్తించి ప్రశంసిస్తారు. రకరకాల ఆహారపు అలవాట్లు, జీవన విధానాలు, సంస్కృతి-సంప్రదాయాలను ప్రశంసిస్తారు. వ్యక్తిగత పరిశుభ్రత, మంచి ఆహారపు అలవాట్లు తమ పనులను తామే స్వయంగా చేసుకోవడం, పెద్దలకు, ప్రత్యేక అవసరాలు కలిగిన వ్యక్తులకు సహాయం చేయడం వంటి గుణాలు అలవాటు చేసుకుంటారు.


https://amaravathiteacher.com

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

# ENVIRONMENTAL STUDIES

# పరిసరాల విజ్ఞానం

## Class (తరగతి) - 3

## Semester (సెమిస్టర్) - 1


| Lesson No.<br>పాఠం సంఖ్య | Lesson Name<br>పాఠం పేరు | No. of Periods<br>పీరియడ్లు | Month<br>నెల | Pages<br>పేజీలు |
|---|---|---|---|---|
| 1. | Happy Family<br>ఆనందమైన కుటుంబం | 10 | June<br>జూన్ | 2-25 |
| 2. | Plants Around Us<br>మన చుట్టూ ఉన్న మొక్కలు | 11 | July<br>జులై | 26-45 |
| 3. | Animals Around Us<br>మన చుట్టూ ఉన్న జంతువులు | 9 | July<br>జులై | 46-67 |
| 4. | Our Body<br>మన శరీరం | 9 | August<br>ఆగష్టు | 68-85 |
| 5. | Food Keeps us Fit and Healthy<br>ఆహారం - ఆరోగ్యం | 10 | September<br>సెప్టెంబర్ | 86-109 |
| 6. | Water-The Gift from Nature<br>నీరు - ప్రకృతి వరం | 10 | October<br>అక్టోబర్ | 110-127 |


N2G7W4
Teacher corner

T9M6W4
Student corner

https://amaravathiteacher.com

Lesson 1

# Happy Family

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

H3D5E8

Learning Outcomes

**Pupils will be able to:**

- speak about their family members and the work they do.
- share information about people in their village and their jobs.
- identify members living together in a family.
- understand the care given by family members.
- identify resemblances within family members.

It was Sunday. Razia came to Rani's house to play. Rani showed her photo album to Razia. Razia asked about the people in the pictures. Rani introduced the members of her family to Razia.





https://amaravathiteacher.com

పాఠం 1

# ఆనందమైన కుటుంబం

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

R2Q2P5

**అభ్యసన ఫలితాలు**

**విద్యార్థులకు సిద్ధించే సామర్థ్యాలు:**

- కుటుంబ సభ్యుల గురించి, వారు చేసే పనుల గురించి చెప్పగలుగుతారు.
- తమ గ్రామంలో ప్రజలు, వారు చేసే పనుల గురించిన సమాచారం తెలుసుకుంటారు.
- కుటుంబంలో ఎవరెవరు కలిసి జీవిస్తున్నారో గుర్తిస్తారు.
- కుటుంబ సభ్యులు తమ పట్ల చూపే శ్రద్ధను అర్థం చేసుకుంటారు.
- కుటుంబ సభ్యుల మధ్య పోలికలు గుర్తిస్తారు.

ఆ రోజు ఆదివారం. రజియా ఆడుకోవడానికి రాణి వాళ్ల ఇంటికి వచ్చింది. రజియాకు రాణి తమ ఫోటో ఆల్బమ్‌ను చూపించింది. రజియా చిత్రంలో ఉన్న వ్యక్తుల గురించి అడిగింది. ఆ ఫోటోలో ఉన్న తమ కుటుంబ సభ్యులందరినీ రాణి, రజియాకి పరిచయం చేసింది.





https://amaravathiteacher.com

**Rani** : This is my family photo. This is my grandfather and grandmother in the centre. My father is standing to the left of my grandfather and my mother is standing to the right of my grandmother. That is my brother Chintu. This is my pet Tommy. Ours is a happy family.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

**Razia** : Oh! Nice family.

**Rani** : What about your family?

**Razia** : In my family, we are three. My father Rasool, my mother Haseena and I.



We all live with our families. A family consists of grandfather, grandmother, father, mother, brothers and sisters. 'Brothers and sisters' are also called siblings.



Who lives with you in your family?

## Write about your family.

- My father's name is ____________________
- My mother's name is ____________________
- I have _______ siblings.
- There are ____________________ members in my family.

## Draw your family picture using buttons and match sticks.









https://amaravathiteacher.com

**రాణి** : ఇది మా కుటుంబ చిత్ర పటం. మధ్యలో ఉన్నవాళ్ళు మా తాతయ్య, మా నాన్నమ్మ. మా తాతయ్యకు ఎడమవైపున ఉన్నది మా నాన్న, మా నాయనమ్మకు కుడివైపు ఉన్న వ్యక్తి మా అమ్మ. ఈ అబ్బాయి మా తమ్ముడు చింటు. ఇది మా పెంపుడు కుక్క టామీ. మాది ఆనందకరమైన కుటుంబం.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

**రజియా** : ఓహ్! మీది చాలా మంచి కుటుంబం.

**రాణి** : మీ కుటుంబం గురించి కూడా చెప్పు?

**రజియా** : మా కుటుంబంలో మేము ముగ్గురు సభ్యులం. మా నాన్న గారు రసూల్, మా అమ్మ హసీనా, నేను.



మనందరం మన కుటుంబంతో కలసి జీవిస్తాం. ఒక కుటుంబంలో తాతయ్య, నాన్నమ్మ, నాన్న, అమ్మ, అన్నయ్య, తమ్ముడు, అక్క, చెల్లి మొదలైనవారు ఉంటారు. అన్నదమ్ములు మరియు అక్కచెల్లెళ్ళను తోబుట్టువులని కూడా అంటారు.



మీ కుటుంబంలో ఎవరెవరు ఉంటారు?

## మీ కుటుంబం గురించి రాయండి.

- మా నాన్న పేరు ______________________
- మా అమ్మ పేరు ______________________
- నాకు ________ తోబుట్టువులు ఉన్నారు.
- మా కుటుంబంలో ______________________ మంది సభ్యులు ఉన్నారు.

## గుండీలు, అగ్గిపుల్లల ఆకారాలను ఉపయోగించి మీ కుటుంబ చిత్రం గీయండి.









https://amaravathiteacher.com

## Role of family members

Observe the picture given below. This is Geetha's house and mention the work they are doing.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



Geetha's mother is cooking. Her father is chopping wood. Her grandfather is watering the plants and her grandmother is drying the clothes. Geetha is getting water and her brother is sweeping.



Everyone in the family shares the work and help each other.



Who does the cooking and cleaning in your family?

- What does your father do?
- Do you help your family members?
- What kind of work do you do at home?
- Name the works that you and your family members do together.



https://amaravathiteacher.com

## కుటుంబ సభ్యుల పాత్ర

ఈ కింది చిత్రం గమనించండి. ఇది గీతా వాళ్ళ ఇల్లు. ఆమె కుటుంబ సభ్యులు ఏయే పనులు చేస్తున్నారో చెప్పండి.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



గీతా వాళ్ల అమ్మ వంట చేస్తున్నది. వాళ్ళ నాన్న కట్టెలు కొడుతున్నాడు. వాళ్ల తాతయ్య మొక్కలకు నీళ్ళు పోస్తున్నాడు. వాళ్ళ నాన్నమ్మ బట్టలు ఆరబెడుతున్నది. గీతా నీళ్ళు తెస్తున్నది ఆమె తమ్ముడు పరిసరాలు శుభ్రం చేస్తున్నాడు.



కుటుంబంలో ప్రతి ఒక్కరు ఒకరికి ఒకరు సాయం చేసుకుంటూ ఇంటి పనులను నిర్వహిస్తారు.



మీ కుటుంబంలో వంట చేయడం, పరిసరాలు శుభ్రం చేయడం వంటి పనులు ఎవరు చేస్తారు?

- మీ నాన్న ఏయే పనులు చేస్తారు?
- మీ కుటుంబ సభ్యులకు నీవు సహాయ పడతావా?
- నీవు మీ ఇంట్లో ఏయే పనులు చేస్తావు?
- నీవు మీ కుటుంబ సభ్యులతో కలిసి చేసే పనులు ఏవి?


https://amaravathiteacher.com

## Helping each other

For All Classes New Text Books Open Below Links
https://bit.ly/all-classes-new-text-books

The family members do different kinds of work. Work is shared by all the family members. Observe the pictures given below. Tell what the people in the pictures are doing.







Do your family members help each other in doing household work?

## Love and care of a family

Members of a family love and care for each other. We share our work and help one another in the household chores. Our elders love and take care of us, and we too love and respect them.



### Think and Discuss

1) What kind of work is done by most of the mothers?
2) What kind of work is done by most of the fathers?
3) What kind of work is done by all family members together?



https://amaravathiteacher.com

## పరస్పర సహకారం

కుటుంబ సభ్యులందరూ విభిన్నమైన పనులు చేస్తూ ఉంటారు. కుటుంబంలోని కొన్ని పనులను ఆ కుటుంబ సభ్యులంతా పంచుకుంటారు. కింది చిత్రాన్ని పరిశీలించండి. ఎవరెవరు ఏయే పనులు చేస్తున్నారో చెప్పండి.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books







మీ కుటుంబంలో సభ్యులందరూ పనులలో ఒకరికొకరు సహకరించుకుంటారా?

## కుటుంబ సభ్యుల మధ్య ప్రేమ, సంరక్షణ

కుటుంబంలోని సభ్యులందరూ ఒకరికొకరు ప్రేమగా, రక్షణగా ఉంటారు. ఇంట్లో పనులను అందరూ సహకరించుకుంటూ పూర్తిచేసుకుంటారు. పెద్దవారు చిన్నవారి పట్ల ప్రేమగా ఉంటూ, భద్రతను కల్పిస్తారు. అలాగే పిల్లలు కూడా పెద్ద వారి పట్ల ప్రేమగా, మర్యాదగా మెలగాలి.



### ఆలోచించండి - చర్చించండి

1) సాధారణంగా కుటుంబంలో తల్లి చేసే పనులు ఏవి?

2) సాధారణంగా కుటుంబంలో తండ్రి చేసే పనులు ఏవి?

3) కుటుంబ సభ్యులందరూ సహకరించుకుంటూ చేసే పనులు ఏవి?



https://amaravathiteacher.com

## Let us Do

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

**Ask any three of your classmates about the kind of work their parents do. What work is done together by all the family members? Fill in the table with the information collected.**

| S.No. | Name of the friend | Work done by the mother | Work done by the father | Work done by all family members together |
|---|---|---|---|---|
| | | | | |
| | | | | |
| | | | | |

All the family members should share the work, and help each other. This develops love and affection among family members.

## Professions

Our needs are fulfilled by the work done by our mother, father and other family members. Like our family, there would be people in the village doing different kinds of work. Do you know about them?

Observe the pictures of people doing different kinds of work in a village. Say, how people are benefitted by them.



This is Ramanna. He weaves baskets.



This is Rajaiah. He mends the shoes.



This is Kondanna. He cuts the hair.



This is Venkaiah. He does wood work.

What sort of other works are being done in your village?


https://amaravathiteacher.com

## మనం చేద్దాం

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

మీ స్నేహితులు ముగ్గురితో చర్చించి వారి తల్లిదండ్రులు ఏ ఏ పనులు చేస్తారో అడగండి.
కుటుంబ సభ్యులందరూ కలిసి చేసే పనులేమిటి?
సమాచారాన్ని సేకరించి కింది పట్టికలో పూరించండి.

| వ.సం. | స్నేహితుని పేరు | తల్లి చేసే పనులు | తండ్రి చేసే పనులు | ఒకరికొకరు సహకరించుకుంటూ చేసే పనులు |
|---|---|---|---|---|
| | | | | |
| | | | | |
| | | | | |

కుటుంబంలోని సభ్యులందరూ పనులు పంచుకుని ఒకరికొకరు సహకరించుకోవాలి.
ఆ విధంగా ఉండటం వల్ల కుటుంబ సభ్యుల మధ్య ప్రేమ, ఆప్యాయతలు మరింత పెరుగుతాయి.

## వృత్తులు

మన కుటుంబంలో అమ్మ, నాన్న కుటుంబ సభ్యులందరూ పనులు చేయడం వల్లనే మన అవసరాలు తీరుతున్నాయి. అలాగే మన గ్రామంలో కూడా విభిన్నమైన వృత్తి పనులు చేసేవారు ఉంటారు. వారి గురించి నీకు తెలుసా?

ఈ కింది చిత్రాలను పరిశీలించి గ్రామల్లో వివిధ వృత్తి పనులు చేసే వారు ఉన్నారు. మీ గ్రామంలో ప్రజలకు వారు ఏ విధంగా సహాయపడుతున్నారో చెప్పండి.


ఇతడి పేరు రామన్న. ఈయన బుట్టలు అల్లుతాడు.


ఇతడి పేరు రాజయ్య. ఈయన చెప్పులు కుడతాడు.


ఇతడి పేరు కొండన్న. ఈయన క్షవరం చేస్తాడు.


ఇతడి పేరు వెంకయ్య. ఈయన వడ్రంగి పని చేస్తాడు.

మీ గ్రామంలో చేసే ఇతర వృత్తి పనులు ఏవి?


https://amaravathiteacher.com



There would be people doing different kinds of work in your village. Subbaiah sweeps the roads and cleans the drains of the village. Who else would be there in the village doing different kinds of work like Subbaiah?

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



What will happen if they don't do these kinds of work?

## Out of School Children



This is Kamala. She loves going to school. But now she is not going to school because of their poverty. She looks after her younger sister at home. Kamala's father and mother work in the agricultural field. Kamala stays at home all day doing the household work. She feels like going to school whenever she looks at other children going to school.

Education is every child's right. So, all children should go to school every day. Parents should enroll their children in schools. If you see any child in your place who is not going to school, inform your teacher.

### Let us Do

Try to do some of these things at your home and notice how the members of your family react.

Draw a happy smiley if they are happy and draw a sad smiley if they are unhappy:

| When I | Parents | |
|---|---|---|
| | (happy smiley) | (sad smiley) |
| Give a cup of tea to grandparents. | | |
| Spill food while eating. | | |
| Helping in house hold work. | | |
| Don't wake up in the morning to study. | | |



https://amaravathiteacher.com

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



మన గ్రామంలో వివిధ వృత్తిపనుల చేసేవారు ఉంటారు. సుబ్బయ్య రహదారులు, మురుగుకాలువలు శుభ్రం చేస్తాడు. సుబ్బయ్య అంటే గ్రామంలో వారందరికీ ఎంతో ఇష్టం. సుబ్బయ్య లాగానే మీ గ్రామంలో ఇతర వృత్తి పనులు చేసేవారు ఎవరెవరు ఉన్నారు?



వివిధ వృత్తి పనుల వారు వారి వారి పనులను చేయకపోతే ఏమవుతుంది?

## బడి బయటి పిల్లలు



ఈ అమ్మాయి పేరు కమల. ఈమెకు బడికి వెళ్ళడమంటే చాలా ఇష్టం. కాని కుటుంబ పేదరిక పరిస్థితుల కారణంగా వెళ్ళలేక పోతుంది. తన చెల్లిని చూసుకోవడం కోసం కమల ఇంటి దగ్గరే ఉండవలసి వస్తుంది. కమల వాళ్ళ నాన్న, అమ్మ వ్యవసాయ కూలీలు. కమల ఇంటి పనులు చేస్తూ రోజంతా ఇంటి దగ్గరే ఉంటుంది. పాఠశాలకు వెళ్తున్న పిల్లలను చూసినప్పుడల్లా తను కూడా పాఠశాలకు వెళితే బాగుండును అని అనుకుంటుంది.

చదువుకోవడం ప్రతి పిల్లవాని హక్కు కాబట్టి పిల్లలందరూ తప్పనిసరిగా ప్రతిరోజు పాఠశాలకు వెళ్ళి చదువుకోవాలి. తల్లిదండ్రులందరూ తమ పిల్లల్ని పాఠశాలలో చేర్పించాలి. మీ చుట్టుపక్కల పాఠశాలకు వెళ్ళని పిల్లలుంటే మీ ఉపాధ్యాయులకు తెలియజేయండి.

## మనం చేద్దాం



మీ ఇంటి వద్ద ఈ కింది పనులు చేయడానికి ప్రయత్నించండి. మీపట్ల కుటుంబ సభ్యులు ఎలా ప్రతిస్పందిస్తారో గమనించండి.

వారు సంతోషం వ్యక్తపరిచినట్లయితే 🙂 ను వారు బాధను వ్యక్తపరిచినట్లయితే ☹ ను కింది పట్టికలో పూరించండి:

| నేను | తల్లిదండ్రులు | |
|---|---|---|
| | 🙂 | ☹ |
| తాతయ్యకు నానమ్మలకు 'టీ' ఇవ్వడం. | | |
| అన్నం తినేటప్పుడు పళ్ళెం చుట్టూ అన్నం చల్లటం. | | |
| ఇంటి పనులలో సాయం చేయడం. | | |
| చదువుకోవడానికి పొద్దున్నే నిద్ర లేవకపోవడం. | | |



https://amaravathiteacher.com
https://amaravathiteacher.com

## Let us do in this way

The families which follow good practices enjoy good health.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



**Mary :** Hi! I am Mary. My mother, father, sister and I, leave our slippers and place them in an order before we enter the house.



**Ramesh :** Hi! I am Ramesh. My father and mother bow to my grandparents before leaving the house.



**Uma :** I am Uma. I plant a tree on my birthday.



**Reena :** Hi! I am Reena. Our family eat together at night and pray before eating food.

Do you have any particular practice in your family?

Some practices pass on from parents to children in families.



https://amaravathiteacher.com

## మనం ఈ విధంగా చేద్దాం

ఏ కుటుంబంలో మంచి అలవాట్లు కలిగి ఉంటారో ఆ కుటుంబం ఆరోగ్యకరంగా, ఆనందదాయకంగా ఉంటుంది.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



**మేరీ :** హాయ్! నేను మేరీ. మా అమ్మ, నాన్న, చెల్లి నేనూ ఇంటి లోపలికి వెళ్ళేముందు చెప్పుల్ని క్రమ పద్ధతిలో బయటనే విడిచిపెడతాం.



**రమేష్ :** హాయ్! నేను రమేష్. మా అమ్మ, నాన్న బయటకి వెళ్ళేటప్పుడు మా తాతా, నాయనమ్మలకు నమస్కరించి వెళతారు.



**ఉమ :** నేను ఉమ. నా పుట్టిన రోజునాడు తప్పనిసరిగా ఒక మొక్క నాటుతాను.



**రీనా :** హాయ్! నేను రీనా. ప్రతిరోజూ రాత్రి కుటుంబ సభ్యులందరం కలిసి భోజనం చేస్తాం. మేము ఆహారాన్ని తీసుకునేముందు ప్రార్థన చేసుకుంటాం.



మీరు కూడా మీ కుటుంబంలో అనుసరిస్తున్న మంచి విధానాలు తెల్పండి?



కుటుంబాలలో కొన్ని పద్ధతులు తల్లిదండ్రుల నుండి పిల్లలకు సంక్రమిస్తాయి.



https://amaravathiteacher.com

## Let us check

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

If you agree show a  thumbs up sign, if you don't agree show a  thumbs down sign.

- Before I enter the class room I leave my slippers outside and place them in an order.
- When I go for mid-day meals I go in a line.
- I keep my class room neat and clean.
- I cut my nails once in a week.
- I comb my hair daily.
- I used to wear washed clothes.
- I wash my hands before and after eating.

## Whom do you look like?

Usually, people in a family are similar in the way they look and behave.
Read the following narration.





https://amaravathiteacher.com

## సరి చూద్దాం

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

ఈ కింది వాక్యాలు సరిగ్గా ఉన్నాయనుకుంటే  గుర్తు, సరిగ్గా లేవనుకుంటే  గుర్తు ఉంచండి.

- నేను తరగతి గది లోపలికి వచ్చేముందు, నా చెప్పులను క్రమపద్ధతిలో ఉంచి లోపలికి వెళతాను.
- నేను బడిలో మధ్యాహ్న భోజన సమయంలో వరుస క్రమంలో నిలబడతాను.
- నేను మా తరగతి గదిని పరిశుభ్రంగా ఉంచుకుంటాను.
- వారంలో ఒకరోజు గోళ్ళు కత్తిరించుకుంటాను.
- ప్రతిరోజూ తల దువ్వుకుంటాను.
- ప్రతిరోజూ ఉతికిన దుస్తులే ధరిస్తాను.
- నేను భోజనానికి ముందు, తర్వాత కూడా నా చేతులు శుభ్రంగా కడుక్కుంటాను.

### నువ్వు ఎవరిలా ఉంటావు?

సాధారణంగా కుటుంబసభ్యులు పెద్ద వారి పోలికలతో ఉంటారు. తమ ప్రవర్తనలో వారిని అనుసరిస్తూ ఉంటారు. ఈ కింది వివరణలు చదవండి!





https://amaravathiteacher.com

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books







Some features like skin colour (brown, dark, fair), height (tall, medium, short) are parental features that pass on from parents to children.

Sometimes there are similarities in the behaviour of the children and other members of the family. You may walk like your uncle.



Do the faces of all people look alike?

Observe the faces of Kishore, Satish, Rahim, and Joseph. Do you find any differences in their faces? Is there anyone in your class whose face looks like the one given in the pictures below. Observe and tell their names.



*Kishore* *Satish* *Rahim* *Joseph*


https://amaravathiteacher.com

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books







సాధారణంగా పిల్లలకి చర్మం రంగు (గోధుమ, నలుపు, తెలుపు), ఎత్తు (పొడవు, మధ్య, పొట్టి) మొదలైనవి తల్లిదండ్రుల నుండి సంక్రమిస్తూ ఉంటాయి.

అలాగే కొన్ని సార్లు పిల్లల ప్రవర్తన, తల్లిదండ్రుల్నీ ఇతర కుటుంబ సభ్యుల్ని పోలి ఉంటుంది. నీ నడక మీ మామయ్య నడక ఒకేలా ఉండవచ్చు.



మనలో అందరి ముఖాలు ఒకే విధంగా ఉంటాయా?

కిషోర్, సతీష్, రహీమ్, జోసఫ్ ముఖాలు గమనించండి. ఏ విధమైన తేడాలు గమనించారు? మీ తరగతిలో వారిని పోలిన వారిని ఎవరినైనా చూసారా! చూసి ఉంటే వారి పేర్లు చెప్పండి.





https://amaravathiteacher.com

**Note :** All of us are not alike. Inspite of our colour, height or weight, each of us is unique. We just resemble our family members in our physical appearance. We should not tease or bully anyone for their appearance. Let us treat everyone with love and affection.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

## Let us Do



Do these interesting activities in your class. Observe how many children can do this.



1. Without touching your teeth fold your tongue towards the back of your mouth.



2. Roll your tongue by lifting it from the sides.



3. Make a 'V' by separating two fingers of your hand to each side.



4. Open all the toes of your feet. Now without moving the others, move the little toe.



5. Move your ears, without holding them.

## Let us Do



Ask your parents and other members of your family whom they look like and note down in the given table.

| S.No. | Family member | Whom do they resemble |
|---|---|---|
| 1. | | |
| 2. | | |
| 3. | | |
| 4. | | |


https://amaravathiteacher.com

**సూచన :** ఏ ఇద్దరూ ఒకే విధంగా ఉండరు. రంగు, ఎత్తు, బరువుల్లో పోలికలు ఉండవచ్చు గానీ లక్షణాలు వేరే విధంగా ఉంటాయి. పైకి మనం మన కుటుంబసభ్యుల పోలికలను కొన్నింటిని కలిగి ఉంటాం. పైకి కన్పించే ఆకారాన్ని బట్టి ప్రాధాన్యతను ఇవ్వకుండా, ఎవరిని ఏడిపించడం, హేళన చేయడం వంటివి చేయకూడదు. తోటివారితో ప్రేమ, ఆప్యాయతలతో, మర్యాదపూర్వకంగా మెలగాలి.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

## మనం చేద్దాం

మీ తరగతిలో ఈ ఆసక్తికర కృత్యాలను చేయండి. ఎంత మంది పిల్లలు చేయగలరో పరిశీలించండి.



1. మీ పంటికి తగలకుండా, మీ నాలుక వెనుకకు మడతపెట్టండి.

2. మీ నాలుకని ఒక పక్కగా తిప్పండి.





3. మీ చేతి వేళ్ళు రెండింటిని కలుపుతూ చిత్రంలోలాగా 'V' ఆకారంలో చూపించండి.

4. మీ కాలివేళ్ళలో అన్నింటినీ కదపకుండా చిన్న వేలు మాత్రమే కదపండి.





5. మీ చెవుల్ని, చేతితో తాకకుండా కదపండి.

## మనం చేద్దాం

మీరు ఎవరిని పోలి ఉంటారో, మీ తల్లిదండ్రుల్ని లేదా ఇతర కుటుంబ సభ్యుల్ని అడిగి ఈ కింది పట్టికలో పూరించండి.

| వ.సం. | కుటుంబ సభ్యులు | ఎవరిని పోలి ఉంటారు |
|---|---|---|
| 1. | | |
| 2. | | |
| 3. | | |
| 4. | | |



https://amaravathiteacher.com
https://amaravathiteacher.com

## Key words

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

**family, grandparents, siblings, pet, resemblance, income, professions, needs, child Labour**

## What we have learnt

- We live in a family.
- A family consists of grandparents, parents, siblings and pets.
- Every member of the family has a different role to play.
- We get love, care and support from our family.
- All professions should be respected.
- A village has people doing different kinds of work.
- The right place of children is the school and not the work place. All children should go to school.
- We resemble someone in our family.

## Improve Your Learning

### I. Conceptual Understanding.

1. What is a family? How many members are there in your family?
2. Do you have any pet animals? Name them?
3. Whom do you love the most in your family? Why?

### II. Questioning and Hypothesis.

4. You went to your friend's house. You want to know the best practices of his/her family. What type of questions would you ask your friend about his/her family?


https://amaravathiteacher.com

## కీలక పదాలు

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

కుటుంబం, తాతానాయనమ్మలు, తోబుట్టువులు, పెంపుడు జంతువు, పోలి ఉండుట, ఆదాయం, వృత్తులు, అవసరాలు, బాల కార్మికులు

## మనం ఏమి నేర్చుకున్నాం

- మనం కుటుంబంలో నివసిస్తున్నాం.
- కుటుంబంలో తాతానాయనమ్మలు, తల్లిదండ్రులు, తోబుట్టువులతో పాటు పెంపుడు జంతువులు కూడా ఉండవచ్చు.
- కుటుంబంలో ప్రతి ఒక్క సభ్యుడు ప్రత్యేకమైన పాత్ర పోషిస్తారు.
- మనం కుటుంబం నుండి ప్రేమ, భద్రత సహకారాలు పొందుతుంటాం.
- అన్ని వృత్తుల పట్ల గౌరవం కలిగి ఉండాలి.
- గ్రామంలో వివిధ వృత్తి పని వారు ఉంటారు.
- పిల్లలు ఉండవలసినది బడిలో మాత్రమే కానీ పనిలో కాదు. పిల్లలందరూ తప్పనిసరిగా పాఠశాలకు వెళ్ళాలి.
- మనం కుటుంబసభ్యులు లేదా ఇతర రక్త సంబంధీకుల పోలికలు కలిగి ఉంటాం.

## అభ్యసనం మెరుగుపరుచుకోండి

### I. విషయావగాహన.

1. కుటుంబం అంటే ఏమిటి? మీ కుటుంబంలో ఎంతమంది సభ్యులు ఉన్నారు?
2. మీ ఇంట్లో పెంపుడు జంతువులు ఉన్నాయా? ఉంటే పేర్లు చెప్పండి?
3. మీ కుటుంబంలో ఎవరిని బాగా ఇష్టపడతారు? ఎందుకు?

### II. ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం.

4. నువ్వు మీ స్నేహితురాలి ఇంటికి వెళ్ళావు. వాళ్ళ ఇంట్లో వారు అనుసరిస్తున్న మంచి విధానాలు తెలుసుకోవాలని అనుకున్నప్పుడు, నువ్వు ఎటువంటి ప్రశ్నలు అడుగుతావు?


https://amaravathiteacher.com

## III. Experiments and field observations.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

5. Write down the similarities and differences you observe in the faces of your relatives.

D7C1T3

## IV. Information skills - Project work.

6. Which works are done by your family members? Tick at the proper places.

| Name of the work | Mother | Father | Myself | Brother | Sister | Grand Father | Grand Mother |
|---|---|---|---|---|---|---|---|
| Cleaning the house | | | | | | | |
| Cooking | | | | | | | |
| Going to office | | | | | | | |
| Agricultural work | | | | | | | |
| Bringing vegetables from shop | | | | | | | |

## V. Drawing pictures and model making.

7. Draw the picture of a dog, cat or any pet animal.

## VI. Appreciation.

8. Jessy loves her pet and the trees in her garden very much. She takes good care of them. Do you also do similar things? Share with the class.


https://amaravathiteacher.com

U1V9V4

## III. ప్రయోగాలు – క్షేత్ర పరిశీలనలు.

5. మీ బంధువులలో ఎవరెవరి ముఖాలు పోలికలు, భేదాలు కలిగి ఉన్నాయో రాయండి.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

## IV. సమాచార నైపుణ్యాలు – ప్రాజెక్టులు.

6. మీ కుటుంబ సభ్యులు ఏ పని చేస్తారో దాని ఎదురుగా '✔' పెట్టండి.

| పని | అమ్మ | నాన్న | నేను | అన్నయ్య / తమ్ముడు | అక్క / చెల్లి | తాతయ్య | నాయనమ్మ |
|---|---|---|---|---|---|---|---|
| ఇల్లు శుభ్రం చేయడం | | | | | | | |
| వంట చేయడం | | | | | | | |
| కార్యాలయానికి వెళ్ళడం | | | | | | | |
| వ్యవసాయ పనులు | | | | | | | |
| దుకాణం నుండి కూరగాయలు తేవడం | | | | | | | |

## V. బొమ్మలు గీయడం – నమూనాలు తయారుచేయడం.

7. పెంపుడు జంతువులు కుక్క, పిల్లి మొదలైనవి బొమ్మలు గీయండి.

## VI. ప్రశంస.

8. జెస్సీ తన తోటలో ఉన్న మొక్కల్ని, పెంపుడు జంతువుల్ని ఎంతో ప్రేమగా చూస్తుంది. మీరు అలాంటివి ఏమైనా చేస్తున్నారా? తరగతిలో చర్చించండి.


https://amaravathiteacher.com

Lesson 2

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

# Plants Around Us

G6H8Z2

Learning Outcomes

**Pupils will be able to:**

- understand the need for plants and trees and speak about them.
- identify the simple features of plants like shape, colour, texture, aroma of leaves, trunk and bark.
- tell about the various uses of plants.
- develop concern towards nature.




It was Ramya's birthday. Ramya got a lot of gifts from her family and friends. Ramya's father gifted her a rose plant and asked her to water it daily. Next day, while watering the plant, she asked her father.


https://amaravathiteacher.com

పాఠం 2

# మన చుట్టూ ఉన్న మొక్కలు

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

V5J5J4

**అభ్యసన ఫలితాలు**

**విద్యార్థులకు సిద్ధించే సామర్థ్యాలు:**

- మొక్కలు, చెట్లు అవసరాన్ని అర్థం చేసుకొని వాటి గురించి మాట్లాడతారు.
- మొక్కల సాధారణ లక్షణాలైన ఆకులు, కాండం, బెరడుల ఆకారం, రంగు, పరిమాణం, వాసనలను గుర్తిస్తారు.
- మొక్కల ఉపయోగాలు చెప్పగలుగుతారు.
- ప్రకృతిపై ప్రేమ పెంచుకుంటారు.




ఆ రోజు రమ్య పుట్టినరోజు. రమ్య తన కుటుంబ సభ్యుల నుండి, స్నేహితుల నుండి చాలా బహుమతులు అందుకుంది. రమ్య వాళ్ళ నాన్న రమ్యకు ఒక గులాబి మొక్క బహుమతిగా ఇచ్చి, దానికి రోజూ నీళ్ళు పోస్తూ ఉండమని చెప్పాడు. మరుసటిరోజు రమ్య మొక్కకు నీళ్ళు పోస్తూ ఇలా వాళ్ళ నాన్నను అడిగింది.


https://amaravathiteacher.com

**Ramya** : Naana, how does the plant take water from the soil?

**Father** : Come Ramya, I will show you. Observe this tomato plant. It has roots, stem, leaves, flowers and fruits.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books






Have you ever observed a plant?
Can you identify the parts of a plant?
Do you know how roots help the plant?

Roots of the plant are below the soil and are the most important part of the plant. They fix the plant in the ground. They absorb nutrients and water from the soil and send them to the stems, leaves etc.



Water the plant daily otherwise it will die.

## Let us Do

Collect the roots of some plants. Do all the roots look alike? Discuss with your friends.



**Ramya** : Naana, if the roots are so important, what is the use of a stem?


https://amaravathiteacher.com

**రమ్య** : నాన్నా! మొక్క నేల నుండి నీటిని ఎలా పీల్చుకుంటుంది?

**నాన్న** : ఇలారా రమ్యా! ఈ టమాటా మొక్క చూడు. దీనికి వేర్లు, కాండం, ఆకులు, పువ్వులు, కాయలు మొదలైన భాగాలు ఉన్నాయి.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books






నీవు ఎప్పుడైనా మొక్కను నిశితంగా పరిశీలించావా?
మొక్కలో భాగాలు గుర్తించగలవా?
మొక్కకు వేర్లు ఏవిధంగా సహాయపడతాయో తెలుసా?

వేర్లు నేలకు దిగువన ఉంటాయి. ఇవి మొక్కభాగాలు అన్నింటిలో ముఖ్యమైనవి. ఇవి నేలలో లవణాలను, నీటిని పీల్చుకుని మొక్క కాండం, ఆకులకు పంపుతాయి.



మొక్కలకు ప్రతిరోజూ తగినంత నీళ్ళు పోయాలి లేకపోతే అవి చనిపోతాయి.

## మనం చేద్దాం





వివిధ రకాల వేర్లు సేకరించండి. అన్ని మొక్కల వేర్లు ఒకే విధంగా ఉన్నాయా? మీ మిత్రులతో చర్చించండి.

**రమ్య** : నాన్నా మొక్కలకు వేర్లు ముఖ్యమైన భాగం. అయితే మొక్కకు కాండం వల్ల ఉపయోగమేమి?


https://amaravathiteacher.com

**Father** : The stem carries the water and nutrients from the root to all the other parts of a plant and supports it.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

**Ramya** : The stem of this tomato plant is very thin and hairy.



## Think and Discuss

1) Have you observed the stem of a neem plant?
2) How is it different from a tomato plant?



There are different types of stems. Some are soft and green, some are brown and hard. Some plants have thick stems and some plants have thin stems.

As the plant grows bigger, the stem strengthens. These thick stems are called trunks. The trunks are covered by bark.



Big and strong plants are called trees.
Example: Banyan, Tamarind.



Shrubs are small plants with hard stems.
Example: Rose, Hibiscus.


https://amaravathiteacher.com

**నాన్న** : వేర్లు పీల్చుకున్న నీటిని, లవణాలను, కాండం మొక్కలోని వివిధ భాగాలకు అందజేస్తుంది. మొక్కకు ఊతం ఇస్తుంది.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

**రమ్య** : ఈ టమాటా మొక్క కాండం సన్నగా ఉంది. దీని చుట్టూ నూగుగా ఉంది.



## ఆలోచించండి - చర్చించండి

1) నీవు ఎప్పుడైనా వేపచెట్టు కాండాన్ని గమనించావా?
2) అది టమాట మొక్క కాండం కన్నా ఏ విధంగా వేరుగా ఉంటుంది?



మొక్కల కాండాలు వివిధరకాలుగా ఉంటాయి. కొన్ని మెత్తగా, ఆకుపచ్చరంగులో ఉంటాయి. కొన్ని గట్టిగా, గోధుమరంగులో ఉంటాయి. కొన్ని మొక్కల కాండాలు లావుగా, కొన్ని మొక్కలకాండాలు సన్నగా ఉంటాయి.

మొక్క పెరిగి పెద్దదయ్యే కొద్దీ, వాటి కాండాలు కూడా బలంగా మారతాయి. ఈ బలమైన కాండాన్ని మ్రాను అంటాం. ఈ మ్రానులు బెరడుతో కప్పి ఉంటాయి. పెద్దగా, బలంగా ఉన్న మొక్కల్ని 'చెట్లు' అంటాం.
ఉదా: మర్రిచెట్టు, చింతచెట్టు.



గట్టి కాండం కలిగి గుబురుగా పెరిగే మొక్కల్ని 'పొదలు' అంటారు.
ఉదా: గులాబి, మందార.




https://amaravathiteacher.com

Herbs are very small plants with soft and green stems.
Example : Tulsi, Wheat.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books




Climbers are the plants that grow on support.
Example: Grapevine, Bitter gourd.




Creepers are the plants that creep on the ground.
Example : Watermelon, Pumpkin.




Fill in the given table with some more examples.

| Trees | Shrubs | Herbs | Climbers | Creepers |
|---|---|---|---|---|
| | | | | |

## Let us Do

Observe the plants in your surroundings and write them in the space given. One is done for you.

| Plants with thin stems | Plants with thick stems |
|---|---|
| Ex: Tulsi | Ex: Mango |
| | |
| | |
| | |
| | |


https://amaravathiteacher.com

మెత్తగా, ఆకుపచ్చరంగు కాండాలు కలిగి ఉన్న మొక్కల్ని 'గుల్మాలు' అంటారు.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

**ఉదా :** తులసి, గోధుమ.




ఏదైనా ఒక ఆధారాన్ని పట్టుకు పెరిగే మొక్కల్ని 'ఎగబ్రాకే మొక్కలు' అంటారు.

**ఉదా :** ద్రాక్ష, కాకర.




నేలపై పాకుతూ పెరిగే మొక్కల్ని 'పాకే మొక్కలు' అంటారు.

**ఉదా :** పుచ్చకాయ, గుమ్మడికాయ.




ఈ కింది పట్టికను మరిన్ని ఉదాహరణలతో నింపండి.

| చెట్లు | పొదలు | గుల్మాలు | ఎగబ్రాకే మొక్కలు | నేలపై పాకే మొక్కలు |
|---|---|---|---|---|
| | | | | |

## మనం చేద్దాం



మీ చుట్టూ పరిసరాలలో ఉన్న మొక్కల్ని గమనించండి, ఈ కింది పట్టిక పూరించండి. మీ కోసం ఒక ఉదాహరణ ఇవ్వబడింది.

| సన్నని కాండం గల మొక్కలు | గట్టి కాండం గల మొక్కలు |
|---|---|
| ఉదా : తులసి | ఉదా : మామిడి |
| | |
| | |
| | |
| | |


https://amaravathiteacher.com

**Ramya** : Wow! There are so many types of stems. Then why do plants have so many leaves Naana?

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

**Father** : Just as you need food to grow, plants also need food to grow. All the leaves prepare food for the plant and help them to grow.

## Observe the parts of a Leaf.






Have you observed the leaves of different plants?
Are all the leaves same in size, shape, colour and smell?

| Banana leaf | Tamarind leaves | Coconut leaf | Coriander leaves |
|---|---|---|---|
|  |  |  |  |
| **Hibiscus leaf** | **Croton leaves** | **Tulsi leaves** | **Papaya leaf** |
|  |  |  |  |



### Do You Know

Leaves are the food factories of a plant. Plants prepare their food in the green leaves with the help of air, water and sun light.





https://amaravathiteacher.com

**రమ్య** : ఓహో! రకరకాల కాండాలు కలిగిన మొక్కలు ఉన్నాయి. మరి మొక్కలకు ఎందుకు అన్ని ఆకులు ఉంటాయి నాన్న?

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

**నాన్న** : మనం ఆరోగ్యంగా పెరగడానికి ఆహారం ఎలా అవసరమో! మొక్కలకు కూడా పోషకాలు అవసరం. ఆకులు మొక్కకు కావలసిన ఆహారం తయారుచేసి మొక్క ఆరోగ్యంగా పెరగడానికి ఉపయోగపడతాయి.

## ఆకు యొక్క వివిధ భాగాలను గమనించండి






వివిధ రకాల మొక్కల ఆకులను పరిశీలించండి?
అన్ని ఆకులు ఒకే ఆకారంలో, పరిమాణంలో, రంగుతో పాటు ఒకే వాసనను కలిగి ఉంటాయా?

| అరటి ఆకు | చింత ఆకు | కొబ్బరి ఆకు | కొత్తిమీర |
|---|---|---|---|
|  |  |  |  |
| **మందార ఆకు** | **క్రోటన్ ఆకులు** | **తులసి ఆకు** | **బొప్పాయి ఆకు** |
|  |  |  |  |



### మీకు తెలుసా

ఆకులు మొక్కకు ఆహారం అందించే ఆహారకర్మాగారాలు. ఇవి ఆహారాన్ని గాలి, నీరు, సూర్యరశ్మి సహాయంతో తయారుచేసుకుంటాయి.





https://amaravathiteacher.com

The leaves are of different sizes, shapes, colours and smell.

The leaves of banana plant are very big.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

The leaves of hibiscus are broad and the margins are like a saw.

The leaves of papaya plant look like palm.

The leaves of coconut tree have long veins.

The leaves of tamarind tree are very small.

The leaves of pudina, coriander and tulsi have different aroma.

## Let us Do

Collect a few leaves of lemon, mango, neem, tulsi, pudina and coriander. Crush the leaves and smell them. Do they smell the same? Discuss with your friends. Do you know how leaves are useful to us?

## Uses of leaves

We use leaves in many ways.

- We eat the leaves of many plants like coriander, curry leaves, drumstick leaves etc.
- Tea is made from tea leaves.
- Leaves of neem and tulsi are used in medicines.
- Leaves of banana tree, banyan tree, sal tree are used to make disposable plates and bowls to serve food.

## Activity

- Collect some leaves and trace the shape in your note book. Colour the pictures and name them.

## Let us Do

Make a leaf album.

- Collect leaves of various shapes, sizes, colours and tips.
- Paint one side of a leaf using poster colours.
- Place the coloured side of the leaf on a paper.
- Press the leaf firmly to get the imprint of the leaf.
- The image of the leaf is ready.


https://amaravathiteacher.com

ఆకులు వివిధ ఆకారాలు, పరిమాణాలు, రంగులు, వాసనలు కలిగి ఉంటాయి.

అరటి చెట్టు ఆకులు చాలా పెద్దవిగా ఉంటాయి.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

మందార చెట్టు ఆకులు వెడల్పుగా, అంచులు రంపపు ఆకారంలో ఉంటాయి.

బొప్పాయి చెట్టు ఆకులు హస్తం ఆకారంలో ఉంటాయి.

కొబ్బరి చెట్టు ఆకులు పొడవుగా ఈనెలతో ఉంటాయి.

చింత చెట్టు ఆకులు చిన్నవిగా ఉంటాయి.

పుదీనా, కొత్తిమీర, తులసి మొదలైన ఆకులు మంచి వాసనను కలిగి ఉంటాయి.

## మనం చేద్దాం

కొన్ని నిమ్మ, మామిడి, వేప, తులసి, పుదీనా, కొత్తిమీర ఆకులు సేకరించండి. ఆకులను ఒక్కొక్కటిగా కొంచెం నలిపి వాసన చూడండి. అన్ని ఆకుల వాసన ఒకేలా ఉందా? మీ స్నేహితులలో చర్చించండి. మీకు ఆకులు ఎన్ని రకాలుగా ఉపయోగపడతాయో తెలుసా!

### ఆకుల వల్ల ఉపయోగాలు

మనం ఆకులను అనేక విధాలుగా ఉపయోగించుకుంటాం.

- మనం కొత్తిమీర, కరివేపాకు, మునగాకు, మొదలైన ఆకులను తింటాం.
- తేయాకులతో 'టీ' తయారవుతుంది.
- వేపాకు, తులసి మొదలైన ఆకుల్ని వైద్యానికి ఉపయోగిస్తారు.
- అరటి ఆకులు, మర్రి ఆకులు, సాల్ చెట్టు వంటి వాటి ఆకులను విస్తర్లు, పాత్రలు తయారీలో ఉపయోగిస్తారు.

### కృత్యం

- కొన్ని ఆకులు సేకరించండి. మీ నోట్ పుస్తకంలో ఆ ఆకుల ఆకారాలను గీయండి. రంగులు వేసి పేర్లు రాయండి.

## మనం చేద్దాం

ఆకుల ఆల్బమ్ తయారు చేయండి.

- వివిధ ఆకారాలు, పరిమాణాలు, రంగులు గల ఆకులను సేకరించండి.
- ఆకులకు ఒకవైపు పోస్టర్ రంగు చేయండి.
- ఆ రంగు అద్దిన భాగాన్ని నోట్‌బుక్‌లోని కాగితం మీద అద్దండి.
- ఆకు ఆకారమంతా పడేలా ఆకు పై మెల్లగా అద్దండి.
- మీ ఆకు బొమ్మ సిద్ధం! చూడండి.


https://amaravathiteacher.com

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

### Do You Know

We use fallen leaves to make manure.

### Let us Do

Make your own kitchen garden. You can grow mint, coriander, green chillies, tomato, brinjal, spinach etc.

How to make manure?

- Dig a pit in the ground. Keep the fallen leaves and the left overs (kitchen scraps, egg shells) in it and cover the pit. Leave for a few days. They decompose and turn into manure. Use this manure for healthy growth of your plants in the garden.

**Project work**

Look at the beautiful pictures given below. They are made of dry leaves.
Make pictures of animals with dry leaves and paste them in your notebook.



**Ramya** : Naana! there are many flowers and fruits in our garden.

**Father** : Yes Ramya, we get flowers, fruits and vegetables from plants. Flowers are of many colours. Flowers develop into fruits. Many fruits have seeds in them. These seeds when sowed in soil grow into new plants.

**Ramya** : Wow! There is so much about a plant. I will keep it safe inside my room.

**Father** : No, if you want to keep it safe, you must keep it outside because plants need sunlight to grow, apart from water and nutrients.

**Ramya** : Naana! my teacher told me that plants help us in many ways.


https://amaravathiteacher.com

## మీకు తెలుసా

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

రాలిపడిన ఆకులను ఎరువుల తయారీలో ఉపయోగిస్తాం.

## మనం చేద్దాం

పుదీనా, కొత్తిమీర, పచ్చిమిరప, టమాట, వంకాయ, పాలకూర మొదలైన ఆకు కూరల విత్తనాలు లేదా నారుని ఉపయోగించి మీ పెరటితోట తయారుచేసుకోండి.

ఎరువు ఎలా తయారు చేస్తారు?

- ఒక గుంట తీయండి. కింద పడ్డ ఆకులు, వాడిపారేసే ఆహారపదార్థవ్యర్థాలు, గుడ్లపెంకులు మొదలైన వాటితో ఆ గుంటను నింపండి. దాన్ని అలా కొన్ని రోజులు వదిలివేయండి. అవి కుళ్ళి ఎరువు తయారవుతుంది. ఈ ఎరువును మొక్కలు ఆరోగ్యంగా పెరగడానికి వాడండి.

## ప్రాజెక్టు పని

ఈ కింద ఇచ్చిన అందమైన చిత్రాలు గమనించండి. ఈ చిత్రాలు వివిధరకాల ఎండుటాకులతో తయారు చేయబడ్డవి. వివిధ రకాల జంతువుల ఆకారాలు ఎండుటాకులతో రూపొందించి మీ నోటు పుస్తకంలో అతికించండి.



**రమ్య** : నాన్నా! మన తోటలో రకరకాల పువ్వులు, పళ్ళు ఉన్నాయి కదా!

**నాన్న** : అవును రమ్య! మొక్కల నుండి రకరకాల పువ్వులు, పళ్ళు, కూరగాయలు లభిస్తున్నాయి. ఎన్నో రంగుల్లో పువ్వులు లభిస్తున్నాయి. పువ్వులు పళ్ళుగా మారతాయి. చాలా పళ్ళల్లో గింజలు ఉంటాయి. ఆ గింజల్ని నేలలో నాటినప్పుడు తిరిగి కొత్త మొక్కలుగా పెరుగుతాయి.

**రమ్య** : ఓహ్! మొక్కలు మనకు ఎన్నిరకాలుగా ఉపయోగపడుతున్నాయో! ఈ మొక్కను ఇంట్లో భద్రంగా ఉంచుతాను.

**నాన్న** : అలా కాదు! మొక్కను భద్రంగా ఉంచాలనుకున్నప్పుడు సూర్యరశ్మి తగిలే ప్రదేశంలో ఉంచాలి. ఎందువల్లనంటే మొక్కకు నీరు, ఖనిజ లవణాలతోపాటు సూర్యరశ్మి కూడా అవసరం.

**రమ్య** : నాన్నా! మొక్కలు ఎన్నో రకాలుగా ఉపయోగపడతాయని మా టీచర్ చెప్పారు.


https://amaravathiteacher.com

Do you know how a plant helps us ?

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

## Let us check

Observe the picture and write the uses of plants.



Plants give us food.
...........................................................................................................................

...........................................................................................................................

...........................................................................................................................

...........................................................................................................................

Plants are gifts of nature. Plants give us food. We get fresh air from the plants. Plants absorb carbon dioxide and release oxygen which we breathe. The roots of big plants hold the soil and prevent soil erosion.


https://amaravathiteacher.com

మొక్కలు ఎన్ని రకాలుగా ఉపయోగపడతాయో మీకు తెలుసా?

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

ఈ కింది చిత్రం చూడండి. మొక్కల వల్ల కొన్ని ఉపయోగాలు చెప్పండి, రాయండి.



మొక్కలు మనకు ఆహారాన్నిస్తాయి. ..................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

మొక్కలు మనకు ప్రకృతి ఇచ్చిన వరం. మొక్కలు మనకు ఆహారాన్ని ఇస్తాయి. మనకు స్వచ్ఛమైన గాలిని ఇస్తాయి. మనం విడిచిన గాలిలోని కార్బన్ డైఆక్సైడ్‌ను అవి పీల్చుకుని ప్రాణవాయువైన 'ఆక్సిజన్'ను మనకిస్తాయి. పెద్ద మొక్కల వేర్లు నేలలో బలంగా చొచ్చుకొనిపోవటం వల్ల నేల కోతకు గురికాకుండా కాపాడతాయి.


https://amaravathiteacher.com

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

If we destroy the plants, it will be difficult for us to survive. It is our responsibility to take care of plants and save the Earth.

## Key words

**nutrients, veins, creatures, living beings, carbon dioxide, oxygen, erosion.**

## What we have learnt

- Roots, stem, leaves, flowers and fruits are the main parts of a plant. Every part of a plant has a special function.
- Roots: The roots are the most important parts of a plant. They fix the plant to the ground. They absorb nutrients and water from the soil.
- Stem: Carries the water and nutrients to all the parts of a plant and it gives support to the plant. All the stems are not alike. The thick stems of trees are called trunks. Trees like mango, peepal and neem have thick trunks. Their trunks are covered by bark.
- Leaf: The leaves are of different sizes, shapes and colours. All the leaves have veins. Leaves absorb carbondioxide and release oxygen.

## Improve Your Learning

### I. Conceptual Understanding.

1. What are the parts of a plant ?
2. How does roots help the plant ?
3. How does stem help the plant ?


https://amaravathiteacher.com

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

మొక్కల్ని నరికివేస్తే మానవాళి మనుగడకే ముప్పు కలుగుతుంది. మొక్కల్ని సంరక్షించి, మన పుడమిని కాపాడటం మనందరి బాధ్యత.

## కీలక పదాలు

**పోషకాలు, ఈనెలు, జీవులు, సజీవులు, కార్బన్ డైఆక్సైడ్, ఆక్సిజన్, నేలకోత**

## మనం ఏమి నేర్చుకున్నాం

- వేర్లు, కాండం, ఆకులు, పువ్వులు, పండ్లు మొదలైనవి మొక్కల వివిధ భాగాలు. మొక్క ప్రతిభాగము ఒక ప్రత్యేక పనిని నిర్వర్తిస్తుంది.
- **వేర్లు:** మొక్కలో అతి ముఖ్యమైన భాగం, ఇవి మొక్కని నేలలో పట్టి ఉంచుతాయి. నేలలో లవణాల్ని, నీటిని పీల్చుకుని మొక్కకు అందిస్తాయి.
- **కాండం:** వేర్లు పీల్చుకున్న లవణాల్ని, నీటిని కాండం మొక్కలోని అన్ని భాగాలకూ సరఫరా చేస్తుంది. మొక్కకు ఆసరా ఇస్తుంది. మొక్కల కాండాలు విభిన్నంగా ఉంటాయి. లావు కాండం కలిగిన మొక్కల కాండాలను 'మ్రాను' అంటాం. మామిడి, రావి మరియు వేప మొదలైన చెట్లు మానులు కలిగి ఉంటాయి. ఈ మానులు బెరడుతో కప్పబడి ఉంటాయి.
- **ఆకులు:** మొక్కల ఆకులు వివిధ ఆకారాల్లో, పరిమాణాల్లో, రంగుల్లో ఉంటాయి. అన్ని ఆకులకూ ఈనెలు ఉంటాయి. ఆకులు కార్బన్‌డైఆక్సైడ్‌ను పీల్చుకుని ఆక్సిజన్‌ని విడిచిపెడతాయి.

## అభ్యసనం మెరుగుపరుచుకోండి

### I. విషయావగాహన.

1. మొక్కల వివిధ భాగాలు చెప్పండి?
2. మొక్కకు వేర్లు ఏవిధంగా ఉపయోగపడతాయో చెప్పండి?
3. మొక్కకు కాండం ఏవిధంగా ఉపయోగపడుతుంది?


https://amaravathiteacher.com

## II. Questioning and Hypothesis.

4. Observe the houses of Sita and Lakshmi.
   What questions would you ask them regarding plants?

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

U8V1R4




Ask a few questions :

Questions on Sita's house :

Questions on Lakshmi's house :

## III. Experiments and field observations.

5. Observe trees, shurbs, herbs, climbers and creepers in your surroundings and name them.

## IV. Information skills - Project work.

6. Collect some aromatic leaves in your surroundings and name them.

## V. Drawing pictures and model making.

7. Draw a tree which you find in your surroundings. Colour it.

8. Colour the leaves.



## VI. Appreciation.

9. How do you feel if you see some one cutting the branches of the trees around you. What will you do then?

10. What will you do if you see the fallen leaves in your school ground?


https://amaravathiteacher.com

## II. ప్రశ్నించడం – పరికల్పనలు చేయడం.

4. సీత ఇల్లు, లక్ష్మీల ఇల్లు పరిశీలించండి. మొక్కలకు సంబంధించి మీరు వారిని ఏ ప్రశ్నలు అడుగుతారు?

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



సీత నివాసం



లక్ష్మి నివాసం

ప్రశ్నలు అడగండి :

సీత నివాసంపై ప్రశ్నలు :

లక్ష్మి నివాసంపై ప్రశ్నలు :

## III. ప్రయోగాలు – క్షేత్ర పరిశీలనలు.

5. మీ పరిసర ప్రాంతంలో ఉన్న చెట్లు గుల్మాలు, పొదలు, ఎగబ్రాకేవి, నేలపై ప్రాకేవి గుర్తించి పేర్లు రాయండి?

## IV. సమాచార నైపుణ్యాలు – ప్రాజెక్టులు.

6. మీ పరిసరాలలో ఉండే వాసన ఇచ్చే కొన్ని ఆకుల్ని సేకరించండి. వాటి పేర్లు రాయండి.

## V. బొమ్మలు గీయడం – నమూనాలు తయారుచేయడం.

7. మీ పరిసరాలలో మీకు నచ్చిన చెట్టు బొమ్మను గీయండి. రంగులు వేయండి.

8. ఈ కింది ఆకులకు రంగులు వేయండి.



## VI. ప్రశంస.

9. చెట్ల కొమ్మలు విరిచివేయడం చూసినప్పుడు నువ్వు ఏవిధంగా అనుభూతి చెందుతావు? ఏమి చేస్తావు?

10. మీ పాఠశాల ఆవరణలో రాలిన ఆకుల్ని చూసి నువ్వు ఏమిచేస్తావు?


https://amaravathiteacher.com

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

# Lesson 3 Animals Around Us

L1R7F7

Learning Outcomes

**Pupils will be able to:**

- speak about animals, the food they eat, where they live and how they help us.
- identify different animals in their surroundings
- identity simple features (Movements / sounds) of animals in their surroundings.
- differentiate types of animals based on their dwelling places.
- develop sensitivity towards animals in their surroundings.
- share information on how they help animals.

Srinu and his classmates visited his uncle's agricultural farm. They were excited to watch birds and animals in the farm. Kiran observed ants going into an ant hill. Kusuma observed squirrels and parrots on a tree.
Now let us observe the picture of an agricultural farm.



- Name the animals you see in the picture.
- What animals do you see in your surroundings?


https://amaravathiteacher.com

పాఠం 3

# మన చుట్టూ ఉన్న జంతువులు

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

A2L4N9

**అభ్యసన ఫలితాలు**

**విద్యార్థులకు సిద్ధించే సామర్థ్యాలు:**

- జంతువుల గురించి, అవి తినే ఆహారం గురించి, అవి ఎక్కడ నివసిస్తాయో మనకు ఎలా సహాయపడతాయో చెప్పగలుగుతారు.
- తమ పరిసరాలలో ఉండే వివిధ జంతువుల్ని గుర్తిస్తారు.
- తమ సమీప పరిసరాలలో ఉన్న జంతువుల సాధారణ లక్షణాల్ని, (కదలికల్ని / చేసే ధ్వనుల్ని) గుర్తిస్తారు.
- నివాస స్థలాల ఆధారంగా వివిధ రకాల జంతువులలో గల భేదాలు గుర్తిస్తారు.
- తమ పరిసరాల్లోని జంతువుల పట్ల సున్నితత్వం పెంపొందించుకుంటారు.
- జంతువులకు తాము ఎలా సహాయపడగలరో అవగాహన చేసుకుంటారు.

శ్రీను తనతోపాటుగా చదివే స్నేహితులతో కలిసి తన మామయ్యగారి వ్యవసాయక్షేత్రానికి వెళ్ళాడు. అక్కడ రకరకాల జంతువులు, పక్షులను చూసి కేరింతలు కొట్టారు. కిరణ్ చీమలపుట్టలోకి చీమలు వెళ్ళడం గమనించాడు. కుసుమ చెట్టు మీద ఉన్న ఉడుతల్ని, చిలుకల్ని గమనించింది. ఇప్పుడు వ్యవసాయక్షేత్రం చిత్రాన్ని గమనిద్దాం.



- చిత్రంలో చూసిన జంతువుల పేర్లు చెప్పండి?
- మీ పరిసరాలలో మీరు ఏయే జంతువుల్ని చూశారు?


https://amaravathiteacher.com

## Animals around us

Animals and birds also live with us on this Earth. There are different kinds of animals around us. They live in different places and help us in many ways. Some live with us and some live in forests.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

### DOMESTIC ANIMALS




### WILD ANIMALS




Cats and dogs that live with us in our homes are pet animals. Dogs guard our house and help to catch thieves. Cats catch mice.

Cows, goats, sheeps, ducks and horses are kept in farms. Cows give us milk. Oxen and buffaloes help farmers in farming. Hens and ducks lay eggs. Goats give us milk and meat. Horses and donkeys carry loads. All of them are domestic animals.



The domestic and pet animals in our house not only help us but also give us happiness.


https://amaravathiteacher.com

## మన చుట్టూ ఉన్న జంతువులు

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

ఈ భూమిపై మనతోపాటుగా జంతువులు, పక్షులు కూడా నివసిస్తున్నాయి. మన చుట్టూ వివిధ రకాల జంతువులున్నాయి. అవి వివిధ ప్రదేశాలలో నివసిస్తుంటాయి. అవి మనకు ఎన్నో విధాలుగా ఉపయోగపడుతున్నాయి. కొన్ని మనతో పాటుగా మన పరిసరాల్లో, మరికొన్ని అడవుల్లో నివసిస్తున్నాయి.

**పెంపుడు జంతువులు**




**అడవి జంతువులు**




మన ఇళ్ళల్లో మనతో పాటుగా నివసించే పిల్లులు, కుక్కలు మొదలైన వాటిని పెంపుడు జంతువులు అంటారు. కుక్కలు మన ఇండ్లకు కాపలా ఉండటమే కాకుండా దొంగల్ని పట్టుకోవడంలో సహాయపడతాయి. పిల్లులు ఎలుకలను పట్టుకుంటాయి.

ఆవులు, మేకలు, గొర్రెలు, బాతులు, గుర్రాల్ని శాలలలో ఉంచుతారు. ఆవులు మనకు పాలు ఇస్తాయి. ఎద్దులు మరియు దున్నలు వ్యవసాయ పనుల్లో సహాయపడతాయి. కోడిపెట్టలు, బాతులు గుడ్లు పెడతాయి. మేకలు పాలు, మాంసం ఇస్తాయి. గుర్రాలు, గాడిదలు బరువులు మోస్తాయి. ఇవన్నీ మచ్చిక చేసుకునే జంతువులు.



మన ఇళ్ళల్లో పెంపుడు జంతువులు మనకు సహాయపడటమే కాకుండా సంతోషాన్ని కూడా పంచుతాయి.



https://amaravathiteacher.com

Some animals like lion, tiger, bear and elephant live in forest. They are wild animals.

## Activity-1

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

Look at the picture, mark 'D' for domestic animals and 'W' for wild animals.



## Jump - fly

When Madhavi ran to catch the parrot, it flew away.

- What helped the parrot to fly away?
- Do you know how animals move from one place to another?




Some animals walk, some crawl, some jump and some swim. Birds fly from one place to another. For this they use their legs, wings and even their tails. Fishes swim in water with the help of their fins and tails.




https://amaravathiteacher.com

సింహం, పులి, ఎలుగుబంటి, ఏనుగు మొదలైన జంతువులు అడవుల్లో నివసిస్తాయి. వాటిని అడవి జంతువులు అంటారు.

## కృత్యం-1

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

చిత్రం చూసి పెంపుడు జంతువుల్ని 'D' తోనూ, అడవి జంతువుల్ని 'W' తోనూ గుర్తించండి.



## దుమకడం - ఎగరడం

మాధవి రామచిలుకను పట్టుకోవడానికి వెళ్ళగానే అది ఎగిరిపోయింది.

- రామచిలుక ఎగిరిపోవడానికి ఉపయోగపడినదేమిటి?
- జంతువులు ఒక చోట నుండి ఇంకోచోటికి ఎలా కదులుతాయో నీకు తెలుసా?




కొన్ని జంతువులు నడుస్తాయి, కొన్ని పాకుతాయి, కొన్ని దుముకుతాయి, కొన్ని ఈదుతాయి. పక్షులు ఒక చోట నుండి ఇంకోచోటికి ఎగురుతాయి. ఇందుకోసం అవి కాళ్ళు, రెక్కలతో పాటూ తోకను కూడా ఉపయోగిస్తాయి. చేపలు వాటి మొప్పలు, తోక సహాయంతో నీటిలో ఈదుతాయి.




https://amaravathiteacher.com






For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

## Activity-2

Animals move in different ways to go from one place to another. Observe the pictures. Write how they move about.


Pigeon


Snake


Dog


Kangaroo


Tiger


Rabbit


Lizard


Monkey


Fish


Octopus


Frog


Crow

**pigeon** .................. and **crow** ................ can fly

.................. and .................. can crawl

.................. and .................. can walk

.................. and .................. can hop

.................. and .................. can swim

.................. and .................. can jump

## My Home

Seeing the children, the rabbit ran into its burrow.



The rabbit ran into its home. Do you know where the other animals live?


https://amaravathiteacher.com



For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



## కృత్యం-2

జంతువులు ఒక చోటు నుండి ఇంకోచోటుకు వివిధ రకాలుగా చలిస్తాయి. కింది చిత్రాలు పరిశీలించండి. అవి ఏవిధంగా చలిస్తాయో రాయండి.


పావురం


పాము


కుక్క


కంగారూ


పులి


కుందేలు


బల్లి


కోతి


చేప


ఆక్టోపస్


కప్ప


కాకి

.........పావురం......... , .........కాకి......... ఎగరగలవు

.................... , .................... పాకగలవు

.................... , .................... నడవగలవు

.................... , .................... గెంతగలవు

.................... , .................... ఈదగలవు

.................... , .................... దుమకగలవు

## నా ఇల్లు

పిల్లలందరినీ చూడగానే కుందేలు బొరియలోకి పరుగుతీసింది.


కుందేలు తన నివాసంలోకి పరుగెత్తింది. మిగతా జంతువులు ఎక్కడెక్కడ నివసిస్తాయో నీకు తెలుసా?


https://amaravathiteacher.com

Animals live in different places. Some animals live on trees, some in water, and some on land. Generally birds live in nests. The animals that live on land are called **terrestrial animals.**

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

- Cow, dog, cat, hen etc., live on land.
- Crow, sparrow, owl, monkey, grasshoppers etc., live on trees.

The animals that live in water are called **aquatic animals.** The boat shaped body, fins, tails, and gills help them to live in water.



- Fishes live in water.
- The animals that live both on land and in water are called **amphibians**. Their moist skin, webbed feet, strong hind limbs help them to live on land and in water.
  e.g. frog, salamander.
- Did you ever see a lizard in your house?
- What other animals can you see in your house?

## Activity-3

Observe the picture, tell and write the names of the animals and their living places.




https://amaravathiteacher.com

జంతువులు వివిధ ప్రదేశాలలో నివసిస్తాయి. కొన్ని జంతువులు చెట్లపైన, కొన్ని నీటిలో మరికొన్ని నేల మీద నివసిస్తాయి. నేల మీద నివసించే జంతువులను **భూచరజీవులు** అంటారు.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

- ఆవు, కుక్క, పిల్లి, కోడి మొదలైనవి నేలపై నివసిస్తాయి.
- కాకి, పిచ్చుక, గుడ్లగూబ, కోతి, మిడత మొదలైనవి చెట్ల మీద నివసిస్తాయి.

నీటిలో నివసించే జంతువుల్ని **జలచరజీవులు** అంటారు. పడవ ఆకారపు శరీరం, వాజాలు, మొప్పలు, తోక నీటిలో నివసించడానికి వీటికి సహాయపడతాయి.





- చేపలు నీటిలో నివసిస్తాయి.
- నేల మీదా, నీటిలోను నివసించే జీవుల్ని **ఉభయచరజీవులు** అంటారు. తేమగా ఉండే చర్మం, వేళ్ళ మధ్య చర్మం, బలమైన వెనుకకాళ్ళు వీటికి నేలమీదా, నీటిలోనూ నివసించడానికి ఉపయోగపడతాయి.

  ఉదా: కప్ప, సాలమాండర్.
- మీ ఇంట్లో నీవెప్పుడైనా బల్లిని చూశావా?
- మీ ఇంట్లో నీవు చూసిన ఇతర జంతువులు ఏవి?

## కృత్యం-3

చిత్రం చూసి జంతువుల పేర్లు, అవి నివసించే ప్రదేశాలను చెప్పండి, రాయండి.




https://amaravathiteacher.com

## Activity-4

Write the names of animals according to the places they live.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

| Terrestrial (live on land) | Aquatic (live in water) | Amphibians (live both on land and in water) |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |
| | | |



Do you know where animals live?

A lion lives in a den, birds live in nests, snakes and rats live in holes, a monkey lives on a tree. The farm animals live in their shelters made by man. Some animals are kept in the zoo. Is this a right practice.

### Let us check





**A frog lives in a pond.**



A bird lives in a ______________



A hen is kept in a ______________



A horse is kept in a ______________



A pig lives in a ______________



A dog is kept in a ______________


https://amaravathiteacher.com

## కృత్యం-4

జంతువులు, అవి నివసించే ప్రదేశాల [illegible] వాటి పేర్లు రాయండి.
For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

| భూచర జీవులు (నేల మీద నివసించేవి) | జలచర జీవులు (నీటిలో నివిసించేవి) | ఉభయచరజీవులు (నేల మీద నీటిలోను నివసించేవి) |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |
| | | |



జంతువులు ఎక్కడ నివసిస్తాయో నీకు తెలుసా?

సింహం గుహలో, పక్షులు గూళ్ళలో, పాములు, ఎలుకలు కలుగుల్లోనూ, కోతులు చెట్ల మీదా నివసిస్తాయి. ఈ పెంపుడు జంతువులు మనుషులు తయారు చేసిన నివాసాలలో నివసిస్తాయి. కొన్ని జంతువుల్ని జంతు ప్రదర్శనశాలల్లో కూడా ఉంచుతారు. ఇది సరైనదేనా.

## సరి చూద్దాం





కప్ప నివసించే ప్రదేశం చెరువు



పక్షులు నివసించే ప్రదేశం ______________



కోళ్ళను ఉంచే ప్రదేశం ______________



గుర్రాలు ఉండే ప్రదేశం ______________



పందులు నివసించే ప్రదేశం ______________



కుక్కల్ని ఉంచే ప్రదేశం ______________


https://amaravathiteacher.com

Raghu gave a biscuit to the puppy and the puppy ate the biscuit happily.



For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

We eat food when we are hungry. Do you know what animals eat?

Animals eat different types of food. Cows, buffaloes, donkeys, horses, elephants, deer etc. eat only grass and plant products. Squirrels feed on nuts and seeds. These animals are called herbivores. Tigers, lions, foxes and crocodiles eat the meat of other animals. These animals are called carnivores. Bears, crows, monkeys and dogs eat both plants and animals. These animals are called omnivores.









- Butterflies and honeybees suck nectar from flowers.
- Vultures, crows and foxes consume dead animals. They are called natural scavengers.





## Think and Discuss

1) What is the food of mosquitoes?
2) To which category do you belong - herbivore, carnivore or omnivore?


https://amaravathiteacher.com

రఘు కుక్కకి బిస్కట్లు వేశాడు. కుక్క ఆ బిస్కట్లను సంతోషంగా తిన్నది.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



మనకు ఆకలిగా ఉన్నప్పుడు ఆహారం తీసుకుంటాం కదా! మరి జంతువులు ఏం తింటాయో మీకు తెలుసా?

జంతువులు వివిధ రకాల ఆహారం తీసుకుంటాయి. ఆవులు, ఎద్దులు, గాడిదలు, గుర్రాలు, ఏనుగులు, జింకలు మొదలైనవి మొక్కల నుండి లభించే పదార్థాలు మాత్రమే తింటాయి. ఉడుతలు కాయలు, గింజలు తింటాయి. ఈ జంతువుల్ని "శాకాహారులు" అంటారు. పులి, సింహం, నక్క, మొసలి మొదలైన జంతువులు ఇతర జంతువుల మాంసాన్ని తింటాయి. ఈ జంతువుల్ని "మాంసాహారులు" అంటారు. ఎలుగుబంటి, కాకి, కోతులు, కుక్కలు మొక్కల్నీ, మాంసాన్ని తింటాయి. వీటిని "ఉభయాహారులు" అంటారు.









- సీతాకోక చిలుకలు, తేనెటీగలు పుష్పాల్లో మకరందం పీల్చుకుంటాయి.
- రాబందులు, కాకులు, నక్కలు చనిపోయిన, కుళ్ళిపోయిన జంతు కళేబరాల్ని తింటాయి. వీటిని "సహజ పారిశుధ్య కార్మికులు" అంటారు.





## ఆలోచించండి - చర్చించండి

1) దోమల ఆహారం ఏమిటి?
2) నీవు శాకాహారివా, మాంసాహారివా లేక ఉభయాహారివా? ఏ వర్గానికి చెందుతావు?


https://amaravathiteacher.com

## Let us check

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

### Activity-5

Match the animals with their prey.



Suddenly, the puppy started barking at the squirrel. Kusuma too barked like the puppy. All her friends started making sounds of different animals.



We talk to communicate.
Do you know how animals communicate?

Animals use sounds to warn others or to make their stay out of their territory. Birds use different calls to identify themselves and to communicate with other birds.



### Think and Discuss

Have you heard the sounds of:

The calf mooing when it sees the cow.
The cuckoo answering to other cuckoos.
The lizard squeaking in your home.
The cricket chirping continuously at night.




https://amaravathiteacher.com

## సరి చూద్దాం



For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

### కృత్యం-5

జంతువులను వాటి ఆహారంతో జతపరచండి.



ఉన్నట్టుండి, కుక్క ఉడుతను చూచి మొరగడం మొదలెట్టింది. అది చూసి కుసుమ కూడా కుక్క లాగా అరవడం ప్రారంభించింది. ఆమె స్నేహితులు రకరకాల జంతువుల్లాగా అరవడం మొదలెట్టారు.



మన భావాలు వ్యక్తంచేయడానికి మాట్లాడతాం.
జంతువులు తమ భావాలు ఎలా వ్యక్తపరుస్తాయో నీకు తెలుసా?

జంతువులు ఇతరుల్ని హెచ్చరించడానికి, తమ నివాస ప్రాంతాల్లోకి రాకుండా ఉండటానికి ధ్వనులు చేస్తాయి, అరుస్తాయి. పక్షులు తమను గుర్తించడానికి, ఇతర పక్షులకు సమాచారం అందించడానికి రకరకాల ధ్వనులు చేస్తాయి.



### ఆలోచించండి - చర్చించండి

మీరు ఎప్పుడైనా ఈ ధ్వనులు విన్నారా:

లేగదూడ తన తల్లిని చూసినపుడు అరిచే ధ్వని.

కోయిల ఇతర కోయిలలకు జవాబిచ్చే ధ్వని.

బల్లి మీ ఇంట్లో అరిచే అరుపులు.

రాత్రిపూట కీచురాయి ఆపకుండా చేసే కీచుధ్వని.




https://amaravathiteacher.com

## Let us Do

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

**Let children make the sounds of the given animals.**

Do you know how these animals make sounds?

In the box below you will find the sounds of animals. Pick the right one. One has been done for you.

Barks-Chirps-Brays-Caws-Bleats-Meows-Roars-Neighs-Coos-Grunts

| | | | |
|---|---|---|---|
| Dog | - Barks | Horse | - ............... |
| Cat | - ..................... | Pig | - .............. |
| Crow | - ..................... | Donkey | - .............. |
| Tiger | - ..................... | Goat | - .............. |
| Cricket | - ..................... | Cuckoo | - .............. |

When Kiran and Srinu were playing, a small baby bird fell down from the nest. Kiran ran and picked up the baby bird. Srinu climbed the tree and placed the baby bird carefully in the nest. His uncle appreciated the work done by them.

Our surroundings become pleasant when we protect all the creatures around us. We should protect the birds and animals. But, some children break the bird's eggs, disturb the nests, pluck the wings of butterflies and dragon flies and throw stones on the street dogs. You should not do such things. We must protect animals. They also feel pain like us. (We should allow them to live happily around us. We must give food and water to birds and other animals and protect them)

## Key words

**agricultural farm, animals, birds, insects, wild animals, domestic animals, herbivore, carnivore, omnivore, terrestrial, aquatic, amphibians, protect, nest, communicate**



https://amaravathiteacher.com

## మనం చేద్దాం

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

### కింద ఇచ్చిన జంతువుల అరుపులు / శబ్దాలు పిల్లలతో చేయిద్దాం

ఈ జంతువులు ఎలా అరుస్తాయో నీకు తెలుసా?

కింది పట్టికలో జంతువులు చేసే శబ్దాలు ఇవ్వబడ్డాయి. సరైన దాన్ని ఎంచుకోండి. మీ కోసం ఒకటి ఇవ్వబడింది.

**మొరగడం - కీచుధ్వని - సకిలించడం - కావ్‌కావ్ - మే...మే - మ్యావ్ - గాండ్రింపు - ఓండ్రపెట్టు - కూ..ఊ - గుర్రుగుర్రు**

| | | | |
|---|---|---|---|
| కుక్క | - మొరుగడం | గుర్రం | - ............... |
| పిల్లి | - ..................... | పంది | - ............... |
| కాకి | - ..................... | గాడిద | - ............... |
| పులి | - ..................... | మేక | - ............... |
| గొల్లభామ | - ..................... | కోయిల | - ............... |

శ్రీను, కిరణ్ ఆడుకుంటుండగా పక్షిగూడు నుండి చిన్న పక్షిపిల్ల కింద పడింది. కిరణ్ పరుగెత్తుకెళ్ళి ఆ పక్షిపిల్లను చేతుల్లోకి తీసుకున్నాడు. శ్రీను చెట్టుపైకి ఎక్కి పక్షిపిల్లను పక్షిగూటిలో జాగ్రత్తగా ఉంచాడు. ఇది చూసిన మామయ్య వారిని అభినందించాడు.



మన చుట్టూ ఉన్న పరిసరాల్లో అన్ని రకాల జీవులను మనం రక్షించినప్పుడే పరిసరాలు ఆహ్లాదకరంగా ఉంటాయి. మనం పక్షుల్నీ, జంతువుల్నీ కాపాడాలి. కానీ, కొంతమంది పిల్లలు పక్షుల గుడ్లను పగులగొట్టడం, పక్షిగూళ్ళను చెదరగొట్టడం, సీతాకోకచిలుక, తూనీగల రెక్కలు పీకడం, వీధి కుక్కలపై రాళ్ళు రువ్వుతుండటం చేస్తుంటారు. మీరు అలాంటి పనులు చేయకూడదు. మనం జంతువులను కాపాడాలి. అవి కూడా మనలాగే బాధపడతాయి. అవి సంతోషంగా మనతో పాటుగా జీవించేలా చూడాలి. పక్షులకీ, జంతువులకీ కావలసిన ఆహారాన్ని, నీటిని అందించడమే కాకుండా వాటిని సంరక్షించవలసిన బాధ్యత కూడా మనదే.

## కీలక పదాలు

**వ్యవసాయ క్షేత్రం, జంతువులు, పక్షులు, కీటకాలు, అడవి జంతువులు, పెంపుడు జంతువులు, శాకాహారి, మాంసాహారి, ఉభయాహారి, భూచరజీవులు, జలచరజీవులు, ఉభయచరజీవులు, సంరక్షించు, పక్షిగూడు, భావవ్యక్తీకరణ.**


https://amaravathiteacher.com

## What we have learnt

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

- Animals and birds live with us in this world.
- Animals are of two types: domestic and wild.
- Animals walk, crawl, jump, fly and swim to move from one place to another.
- Animals live on land and in water.
- Animals eat different types of food.
- Animals make different sounds to communicate.
- People should have concern towards animals and birds.

## Improve Your Learning

### I. Conceptual Understanding.

1. Tell and write the names of five pet animals.

   ................. ................. ................. ................. .................

2. How do animals move from one place to another ?
3. How can we help the animals and birds around us ?

### II. Questioning and Hypothesis.

4. Say who am I ?

A) I am long and shiny.
I have no legs and no ears.
I crawl and live in an ant hill.
Who am I? Who am I ?

B) I live in water.
I never sleep.
I breathe with gills
Who am I ? Who am I ?

C) I have four legs.
I give milk.
I eat leaves.
Who am I ? Who am I ?

D) I have wings.
I fly high in the sky.
I can see smaller things on the ground.
Who am I ? Who am I ?

### III. Experiments and field observations.

5. Some birds can fly, some birds cannot. Observe birds in your surroundings and categorize them under the proper headings.


https://amaravathiteacher.com



## మనం ఏమి నేర్చుకున్నాం

For All Classes New Text Books Open Below Link https://bit.ly/all-classes-new-text-books

- ఈ ప్రపంచంలో మనతోపాటుగా పక్షులు, జంతువులు నివసిస్తున్నాయి.
- జంతువులు రెండు రకాలు: పెంపుడు జంతువులు, అడవి జంతువులు.
- జంతువులు నడవడం, పాకటం, దూకడం, ఎగరడం, ఈదటం ద్వారా ఒకచోటు నుండి ఇంకోచోటుకు చలిస్తాయి.
- జంతువులు నేలపై, నీటిలో నివసిస్తాయి.
- జంతువులు వివిధ రకాల ఆహారాన్ని తింటాయి.
- జంతువులు తమ భావాన్ని వ్యక్తీకరించడానికి వివిధ రకాల ధ్వనులు చేస్తాయి.
- పక్షులు, జంతువుల పట్ల మనం దయ కలిగి ఉండాలి.



## అభ్యసనం మెరుగుపరుచుకోండి

### I. విషయావగాహన.

1. పెంపుడు జంతువుల పేర్లు ఐదింటిని చెప్పండి, రాయండి.

   ................. ................. ................. ................. .................

2. జంతువులు ఒక చోటినుండి ఇంకో చోటికి ఎలా కదులుతాయి?
3. మన చుట్టూ ఉన్న పక్షులు, జంతువులకు నీవు ఎలా సహాయపడతావు?

### II. ప్రశ్నించడం – పరికల్పనలు చేయడం.

4. నేనెవరినో చెప్పండి ?

అ) పొడువుగా ఉంటాను.
నాకు కాళ్ళు, చెవులు లేవు.
పాకుతాను, చీమల పుట్టలో నివసిస్తాను.
ఎవరిని ? నేనెవరిని ?

ఆ) నీటిలో నివసిస్తాను.
ఎప్పుడూ నిద్రించను.
మొప్పలతో శ్వాసిస్తాను
ఎవరిని ? నేనెవరిని ?

ఇ) నాకు నాలుగు కాళ్ళున్నాయి.
పాలు ఇస్తాను.
ఆకులు తింటాను.
ఎవరిని ? నేనెవరిని ?

ఈ) నాకు రెక్కలున్నాయి.
ఆకాశంలో చాలా ఎత్తు ఎగరగలను.
నేలపైన ఉన్న చిన్న వస్తువులను కూడా చూడగలను.
ఎవరిని ? నేనెవరిని ?

### III. ప్రయోగాలు – క్షేత్ర పరిశీలనలు.

5. కొన్ని పక్షులు ఎగురగలవు, కొన్ని ఎగురలేవు. నీ చుట్టూ ఉన్న పక్షులను పరిశీలించి పక్క పేజీలో ఇచ్చిన పట్టికలో వాటి పేర్లు రాయండి.


https://amaravathiteacher.com

| can fly | cannot fly |
|---|---|
| | |
| | |
| | |

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

V2V7M6

## IV. Information skills - Project work.

6. Collect or draw the pictures of two animals of each category and paste them in the given space.

| Pet | Domestic | Wild | Birds |
|---|---|---|---|
| | | | |

## V. Drawing pictures and model making.

7. Colour the pictures given below.





## VI. Appreciation.

8. You know that mosquitoes harm us. Write three preventive measures to be taken to keep mosquitoes away.



https://amaravathiteacher.com

| ఎగిరేవి | ఎగురలేనివి |
|---|---|
| | |
| | |
| | |

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

F7P1A3

## IV. సమాచార నైపుణ్యాలు – ప్రాజెక్టులు.

6. కింది జంతువుల రకాలకు సంబంధించి రెండు చిత్రాలు సేకరించి ఇచ్చిన ఖాళీ స్థలాల్లో అతికించండి.

| ఇంట్లో పెంచుకునే జంతువులు | పెంపుడు జంతువులు | అడవి జంతువులు | పక్షులు |
|---|---|---|---|
| | | | |

## V. బొమ్మలు గీయడం – నమూనాలు తయారు చేయడం.

7. కింద ఇవ్వబడిన రంగులు వేయండి.





## VI. ప్రశంస.

8. దోమలు మనకు హాని చేస్తాయి అని నీకు తెలుసు. దోమలను అరికట్టడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు / పాటించవలసిన ఏవైన మూడు పద్ధతులు రాయండి.


https://amaravathiteacher.com

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

# Lesson 4 Our Body

J8I6P5

Learning Outcomes

**Pupils will be able to:**

- understand and speak about our body.
- demonstrate healthy habits like brushing, handwash, drinking water etc.
- identify and tell the parts of the body.
- show concern towards differently abled.
- tell about good and bad touch.
- know how to avoid bad touch.

Raghu was getting ready to go to school. After dressing up, he looked at himself in the mirror to see how he looks in his dress and also to comb his hair.



Can you name some parts of your body?

**Let us observe the picture.**




Our body consists of different parts. These parts help us to do different things. Basically, our body is divided into three parts, they are head, trunk and limbs (hands and legs). The neck connects the head with the trunk. It helps us to move the head in different directions.


https://amaravathiteacher.com

పాఠం 4

# మన శరీరం

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

I6U8G2

**అభ్యసన ఫలితాలు**

**విద్యార్థులకు సిద్ధించే సామర్థ్యాలు:**

- వారి శరీర భాగాల గురించి అర్థం చేసుకుని మాట్లాడగలరు.
- దంతాలు, చేతులు శుభ్రపరచుకోవడం, నీరు తాగడం మొ॥ ఆరోగ్యపు అలవాట్లు పాటిస్తారు.
- శరీర భాగాలను గుర్తించి, వాటి గురించి మాట్లాడగలరు.
- దివ్యాంగులపట్ల సానుభూతి/దయ కనపరుస్తారు.
- మంచి స్పర్శ ఏదో, చెడు స్పర్శ ఏదో తెలుపగలరు.
- చెడు స్పర్శ నుండి ఎలా తప్పించుకోవాలో తెలుసుకుంటారు.

రఘు పాఠశాలకు వెళ్ళడానికి సిద్ధమవుతున్నాడు. దుస్తులు ధరించిన తర్వాత ఎలా ఉన్నాడో చూసుకుని, తల దువ్వుకోవడానికి అద్దంలో తనను తాను చూసుకున్నాడు.



నీ శరీర భాగాల పేర్లు కొన్నింటిని తెలుపగలవా?

**చిత్రాన్ని పరిశీలిద్దాం.**




మన శరీరం వివిధ భాగాలు కలిగి ఉంటుంది. ఈ భాగాలు వివిధ పనులను చేయడానికి ఉపయోగపడతాయి. ముఖ్యంగా మన శరీరం 3 భాగాలుగా విభజించబడి ఉంటుంది. అవి తల, మొండెం, కాళ్ళు, చేతులు. మెడ తలను మిగతా శరీర భాగంతో కలుపుతుంది. తల అటూ, ఇటూ కదపడానికి మెడ ఉపయోగపడుతుంది.


https://amaravathiteacher.com

• What parts do you look at when you see your face in the mirror?

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



## Think and Discuss

1) Observe the picture.
2) Can you tell the importance of these parts?




**Look at the pictures**
**Let children identify the body parts involved in each action and say it aloud.**



















We have eyes, nose, mouth, and ears on our face. Our eyes help us to see the things around us. Our nose helps us to breathe and smell. We eat food with our mouth. It also helps us to talk. Our ears help us to hear.

- Look at these pictures.
- What are they doing?
- How do you clap?
- What activities can we do with our hands?
- What activities can we do with our legs?


https://amaravathiteacher.com

- అద్దంలో నీ ముఖాన్ని చూసుకున్నప్పుడు ఏ భాగాలు నీకు కనపడతాయి?

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



## ఆలోచించండి - చర్చించండి

1) పటాన్ని పరిశీలించండి.

2) పటంలో కనిపించిన భాగాల ఉపయోగాలు చెప్పగలవా?




**చిత్రాలను చూడండి.**

**ప్రతి పనిలో ఉపయోగించే శరీరభాగాలను గుర్తించండి, అవి చేసే పనుల గురించి మాట్లాడండి.**














మన ముఖంలో కళ్ళు, ముక్కు, చెవులు, నోరు మొదలైన భాగాలు ఉన్నాయి. కళ్ళు మన చుట్టూ ఉన్న వస్తువులను చూడటానికి, ముక్కు శ్వాస తీసుకోవడానికి, వాసన చూడడానికి ఉపయోగపడతాయి. మన నోటి ద్వారా ఆహారాన్ని తీసుకుంటాం. నోరు మాట్లాడటానికి కూడా ఉపయోగపడుతుంది. చెవులు వినటానికి ఉపయోగపడతాయి.

- చిత్రాలను గమనించండి.
- పిల్లలు ఏం చేస్తున్నారు?
- చప్పట్లు కొట్టడానికి ఏ శరీర భాగాలు ఉపయోగపడతాయి?
- చేతులతో మనం ఏయే పనులు చేస్తాం?
- కాళ్ళతో మనం చేసే పనులేవి?


https://amaravathiteacher.com

Our hands help us to clean, write, eat, hold things and do work. Our legs help us to walk, run, climb and jump. We have ten fingers and ten toes. The skin covers the internal organs and enable us to sense the touch like cold, hot, soft or hard.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

## Activity 1

**Name the parts that help us to**

- Watch T.V ____________
- Listen to music ____________
- Sing songs ____________
- Smell flowers ____________
- Taste chocolates ____________
- Draw a picture ____________
- Kick the ball ____________



## Activity 2

## I can see

Place some flowers, bell, sweet, book, pencil, cotton, wool on a table. Blindfold your friends one by one and ask them to identify the things on the table. Instruct them that they can identify the things with touch, sound, taste or smell.



If you are blind-folded you cannot see things. You can use other body parts like nose, ears and hands to know the things.

Can we ride a bicycle only with our legs? What other body parts are involved in cycling? We use body parts in coordination to perform different work.

Have you seen anybody who does not have eyes or legs?


https://amaravathiteacher.com

శుభ్రం చేయడానికి, రాయడానికి, తినడానికి, వస్తువులను పట్టుకోవడానికి, పనులు చేయడానికి చేతులు మనకి ఉపయోగపడతాయి. నడవడానికి, పరుగెత్తడానికి, గెంతడానికి, దుమకడానికి కాళ్ళు సహాయపడతాయి. మనకు పదిచేతివేళ్ళు, పది కాలివేళ్ళు ఉన్నాయి. చర్మం శరీరం లోపలి భాగాలను కప్పి ఉంచుతుంది. చల్లదనం, వెచ్చదనం, మృదుత్వం, గరుకు వంటివి స్పర్శలను గుర్తించగలుగుతుంది.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

## కృత్యం-1

**మనకు ఉపయోగపడే భాగాలు**

- టెలివిజన్ చూడటానికి ____________
- సంగీతం వినడానికి ____________
- పాటలు పాడటానికి ____________
- పూల వాసన చూడటానికి ____________
- చాక్లెట్లు రుచి చూడటానికి ____________
- చిత్రం గీయడానికి ____________
- బంతిని తన్నడానికి ____________



## కృత్యం-2

### నేను చూడగలను

ఒక బల్ల మీద కొన్ని పూలు, గంట, మిఠాయి, పుస్తకం, పెన్సిల్, దూది, ఉన్ని ఉంచండి. మీ స్నేహితులందరికీ ఒకరి తర్వాత ఒకరికి కళ్ళకు గంతలు కట్టి బల్ల మీద ఉన్న వస్తువులను గుర్తించమని అడగండి. స్పర్శ, ధ్వని, రుచి, వాసన ద్వారా వస్తువులను గుర్తించమనండి.



మీ కళ్ళకు గంతలు కట్టినపుడు ఏ వస్తువులనూ మీరు చూడలేరు. ఆ వస్తువులను తెలుసుకోడానికి ఇతర శరీరభాగాలైన ముక్కు, చెవులు, నాలుక, చేతులను ఉపయోగించవచ్చు.

కేవలం మనం కాళ్ళతో మాత్రమే సైకిల్‌ను నడపగలమా? సైకిల్ తొక్కడానికి ఇంకా ఏయే శరీరభాగాలను ఉపయోగిస్తాం. వివిధరకాల పనులను చేయడంలో వివిధ శరీరభాగాలను సమన్వయం చేసుకుంటాం.

మీరు కళ్ళు / కాళ్ళు లేని వారిని చూశారా?



https://amaravathiteacher.com

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



Hi, my name is Raji. I lost my leg in an accident. So I use a wheelchair to move. My friends help me move from one place to another, and to school.



Hi, my name is Somu. I was born blind. Since I cannot see, I use my hands to touch and feel things.

Like Somu and Raji, there are lots of people who are physically challenged. It may be due to an accident or birth defects. When we see them, we should be kind to them and help them.



Do not call them with nick names.
Be friendly and play together with them.

## Healthy Body



We should always keep our body clean and eat healthy food to stay strong. We should eat a lot of vegetables and fruits. A healthy body is needed to grow and become a strong person. Raju is in third class. One day, Raju was unable to go to school. His friends were waiting for him. Raju's sister came to his teacher and informed that Raju was not well and so he could not come to school.



Can you guess, why Raju was not well?


https://amaravathiteacher.com

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



హాయ్! నా పేరు రాజి. ఒక ప్రమాదంలో నా కాళ్ళు పోగొట్టుకున్నాను. అందుకే నేను చక్రాల కుర్చీ ఉపయోగిస్తున్నాను. నేను పాఠశాలకు వెళ్ళటానికి, ఒక చోటు నుండి ఇంకో చోటికి వెళ్ళటానికి నా స్నేహితులు సహాయపడతారు.



హాయ్! నా పేరు సోము. నేను పుట్టుకతోనే అంధుడిని. నేను చూడలేను కనుక వస్తువులను తాకటానికి, గుర్తించటానికి నా చేతులను ఉపయోగిస్తాను.

సోము, రాజి లాగానే చాలామంది శరీరభాగాలను కోల్పోయినవారున్నారు. వారు ప్రమాదవశాత్తు గానీ, పుట్టుకతోనే లోపం ద్వారా గానీ శరీర భాగాలను కోల్పోయి ఉండవచ్చు. వీరిని చూసినపుడు వారితో సున్నితంగా ప్రవర్తించాలి. వారికి సహాయపడాలి.



వీరిని మారుపేర్లతో పిలవకూడదు, వారితో స్నేహపూర్వకంగా మెలగాలి, వారితో పాటుగా కలిసిమెలిసి ఆడుకోవాలి.

## ఆరోగ్యమైన శరీరం

మనం మన శరీరాన్ని ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలి. బలంగా ఉండటానికి ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలి. మనం ఎక్కువగా కూరగాయలు, పండ్లు తినాలి. మనం పెరగటానికి, బలమైన వ్యక్తిగా కావాలంటే ఆరోగ్యవంతమైన శరీరం అవసరం. రాజు మూడవ తరగతి చదువుతున్నాడు. ఒకరోజు పాఠశాలకు హాజరుకాలేదు. అతని స్నేహితులు రాజు కోసం ఎదురుచూస్తున్నారు. ఇంతలో రాజు చెల్లెలు వచ్చి టీచరును కలిసింది, రాజు ఆరోగ్యం సరిగా లేనందువల్ల రాజు బడికి రాలేదని చెప్పింది.





రాజు ఎందుకు అనారోగ్యంగా ఉన్నాడో ఊహించగలవా?


https://amaravathiteacher.com

## Good habits to stay healthy

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



Brush your teeth twice a day.



Take bath daily



Trim nails once in a week



Drink plenty of water



Wash your hands with soap after using toilet.



Wash your hands before and after eating.



Exercise daily



Eat fruits and vegetables

### Let us Do

Do you know how to wash your hands?

Take some soap and wash your hands as shown in the picture. Make it regular practice.



If you don't wash your hands before and after food, you may fall sick.



Palm to Palm



Between fingers



Back of hands



Base of thumbs



Back of fingers



Finger nails



Wrists



Rinse and wipe dry


https://amaravathiteacher.com

## ఆరోగ్యంగా ఉండటానికి మంచి అలవాట్లు

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books


రోజుకు రెండుసార్లు దంతాలను తోముకోవాలి


రోజూ స్నానం చేయాలి


వారానికొకసారి గోళ్ళను కత్తిరించుకోవాలి


నీటిని ఎక్కువగా తాగాలి


మరుగుదొడ్డిని వాడిన తర్వాత సబ్బుతో చేతులు కడుక్కోవాలి


తినటానికి ముందు తిన్న తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలి


రోజూ తప్పక వ్యాయామం చేయాలి


పండ్లు, కూరగాయలు తినాలి

### మనం చేద్దాం

నీ చేతులు ఎలా శుభ్రపరచుకోవాలో నీకు తెలుసా?

చిత్రాలలో చూపిన విధంగా మీ చేతులను సబ్బుతో కడుక్కోండి. దీనిని ప్రతిరోజు సాధన చేయండి.

ఆహారం తీసుకునేముందు, తర్వాత మీ చేతులను శుభ్రంగా కడుక్కోనట్లయితే అనారోగ్యం పాలవుతారు.


అరచేతిని అరచేతితో


వేళ్ళ మధ్య


చేతుల వెనుకభాగం


బొటనవేలు మొదలు


చేతివేళ్ళ వెనుకవైపు


చేతివేలి గోళ్ళు


మణికట్లు


తడిలేకుండా శుభ్రంగా తుడుచుకోవడం



https://amaravathiteacher.com

## Let us check

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

**Check how good you are.**

**Write tick mark ( ✓ ) or wrong ( ✗ ) mark against each.**

1. Eat good food ( )
2. Play video games ( )
3. Drink plenty of water daily ( )
4. Wash hands after using toilet ( )
5. Wash hands before taking food ( )
6. Take bath monthly ( )
7. Do not brush teeth daily ( )
8. Trim nails once in a month ( )

## Do You Know

Fingers have names. We have five fingers. But some people have six fingers.




## Good touch and Bad touch

Till now, we have studied the parts of body. Do you know some parts of the body are called private parts? Look at the picture:





https://amaravathiteacher.com

## సరి చూద్దాం

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

**మీ మంచి అలవాట్లను సరిపోల్చుకోండి.**

సరైన గుర్తును ( ✓ ) లేక ( ✗ ) గుర్తును ప్రతి అంశం చివర బ్రాకెట్టులో గుర్తించండి.

1. మంచి ఆహారాన్ని తినడం ( )
2. వీడియో గేమ్స్ ఆడడం ( )
3. రోజూ నీరు ఎక్కువగా తాగడం ( )
4. మరుగుదొడ్డిని వాడిన తర్వాత చేతులు కడుక్కోవడం ( )
5. తినటానికి ముందు చేతులు కడుక్కోవడం ( )
6. నెలకోసారి స్నానం చేయడం ( )
7. రోజూ దంతాలను తోమకపోవడం ( )
8. నెలకోసారి గోళ్లు కత్తిరించుకోవడం ( )

### మీకు తెలుసా

చేతి వేళ్ళకు కూడా పేర్లున్నాయి. మనకు ఐదు వేళ్ళున్నాయి. కానీ కొంతమందికి ఆరువేళ్ళు కూడా ఉంటాయి.




## మంచి స్పర్శ - చెడు స్పర్శ

ఇప్పటి వరకు మన శరీర భాగాల గురించి తెలుసుకున్నాం. మన శరీరంలో కొన్ని భాగాలను రహస్య భాగాలంటారని మీకు తెలుసా? కింది చిత్రాన్ని పరిశీలించండి.





https://amaravathiteacher.com

Some of our body parts like chest, between legs, bottoms are called private parts, because no one should see or touch. And it is not right to touch, see or talk about those parts by someone older. When we were children, mother and father might have touched us to help us to take bath or clean ourselves. That is not a secret and it is okay for a small baby or kid to get help with bathing. Some touches are good, and some are bad.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

### What is good touch?



Good touch is a touch that cares for us or makes us feel safe like your mother hugging you or your father holding your hand while walking. Good touch – hug, kissing on head and cheeks, shaking hands, putting hands on shoulder by friends.



### What is bad touch?

Bad touch is a touch which makes us feel sad, angry, scared or confused. If anyone touches the private parts it is called bad touch. Because it makes us uncomfortable. Don't let anyone touch those private parts.

What to do if someone touches it?

If someone touches our private parts and makes us uncomfortable,

There are three steps:

1. Scream 'STOP'
2. Run away from that place.
3. Inform one adult whom you trust.



Tell elders (like parents or teacher) till you get help



Leave the spot quickly



Say "Don't touch" in a loud voice


https://amaravathiteacher.com

ఛాతి, కాళ్ళ మధ్య, పిరుదులు మొదలైన కొన్ని శరీర భాగాలు ఎవరు చూడకూడని, తాకకూడని భాగాలు. కనుక వీటిని రహస్య భాగాలు అంటారు. వీటిని తాకటం సరియైన పద్ధతి కాదు. పెద్దవాళ్ళు ఎవరైన మీ రహస్య భాగాలను తాకటం వాటి గురించి మాట్లాడడం సరియైనది కాదు. చిన్న పిల్లలుగా ఉన్నప్పుడు మన తల్లిదండ్రులు స్నానం చేసే సమయంలో, శుభ్రం చేసేటప్పుడు రహస్య భాగాలను తాకుతారు. చిన్నపిల్లలకు స్నానం చేయించేటప్పుడు ఇలా తాకడం సరైనదే. అయితే కొన్ని మంచి స్పర్శలు, కొన్ని చెడ్డ స్పర్శలు ఉంటాయి.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

## మంచి స్పర్శ అంటే ఏమిటి?



అమ్మ కౌగిలించుకోవడం, నాన్న మనల్ని చేయి పట్టుకుని నడిపించడం మొదలైనవి మంచి స్పర్శలు. ఇవి మనకు భద్రతను కలిగిస్తాయి. స్నేహితుల కౌగిలింత, తండ్రి తల నిమరడం, స్నేహితుల కరచాలనం, భుజాలపై చేతులు వేయడం వంటివి మంచి స్పర్శకు ఉదాహరణలు.



## చెడు స్పర్శ అంటే ఏమిటి?

మనకు దుఃఖం, భయం, కోపం, ఆందోళనను కలిగించే స్పర్శను చెడు స్పర్శ అంటారు. ఎవరైన మన రహస్య భాగాలను తాకితే ఆ స్పర్శను చెడు స్పర్శ అని అంటారు. ఎందుకంటే ఈ స్పర్శ మనకు అసౌకర్యాన్ని కలిగిస్తుంది. రహస్య భాగాలను తాకడానికి ఎవరిని అనుమతించకూడదు.

ఎవరైనా రహస్య అవయవాలను తాకినప్పుడు ఏమి చేయాలి?

ఎవరైన మన రహస్య భాగాలు తాకినట్లయితే మనకి అసౌకర్యాన్ని కలిగిస్తుంది, అలాంటప్పుడు పాటించాల్సిన మూడు పద్ధతులు:

1. వద్దు అని గట్టిగా అరవాలి.
2. అక్కడి నుండి దూరంగా పారిపోవాలి.
3. మీకు నమ్మకమైన వ్యక్తికి తెలియజేయాలి.



సహాయం కోసం తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పెద్దలకు చెప్పండి



ఆ ప్రదేశం నుండి వెంటనే వెళ్ళిపోండి



'నన్ను తాకవద్దు' అని బిగ్గరగా అరవండి



https://amaravathiteacher.com

Anyone can make us uncomfortable or scary by their bad touch. It can be by a known person or an unknown person. So if anyone touches your private parts or asks to touch their private parts, we should do the three steps mentioned above and get help from parents or adults whom we trust.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

We don't have to feel bad for informing about bad touch. It is not our fault. So immediately inform your parents.

Say 'NO' to Bad touch.

## Do You Know

CHILD LINE is a national, 24x7, free, phone emergency outreach service for children in need of care and protection.




## Key words

**body parts, head, trunk, hands and legs, neck, breathe, private parts, sense organs, health, hand wash, exercise, physically challenged, good touch, bad touch**

## What we have learnt

- The parts of the body help us to do different activities.
- Our body is divided into head, trunk and limbs (hands and legs).
- We have five sense organs.
- We have to take care of our body to be healthy.
- We must be friendly with the physically-challenged people.
- Good touch is a touch that cares for us or makes us feel safe.
- Bad touch is a touch which makes us feel sad, angry, scared or confused.
- We should know which touch is good and which is bad.


https://amaravathiteacher.com

మనకి తెలిసిన వ్యక్తులు గాని, తెలియని వ్యక్తులు గాని రహస్య అవయవాలను తాకి భయాందోళన కలిగించ వచ్చు. అటువంటప్పుడు సిగ్గు పడకుండా ఎవరైనా మీ శరీర రహస్య భాగాలను తాకినా, తాకేందుకు ప్రయత్నించినా వెంటనే పైన చెప్పిన మూడు పద్ధతులు పాటిస్తూ మీ తల్లిదండ్రులకో, మీకు నమ్మకం కలిగిన పెద్దలకో సిగ్గు పడకుండా చెప్పి వారి సహాయం తీసుకోవాలి.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

చెడు స్పర్శ గురించి పెద్ద వారితో చెప్పడానికి తప్పుగా భావించుకోకండి. అది మన తప్పు కాదు కాబట్టి వెంటనే మీ తల్లిదండ్రులకు తెలియజేయండి.

'చెడు స్పర్శ' **'వద్దు'** అని చెప్పండి.

## మీకు తెలుసా

చైల్డ్ లైన్ 1098, ఆపదలోఉన్న బాలలను కాపాడడానికి, సంరక్షించడానికి ఇరవైనాలుగు గంటలూ పనిచేసే జాతీయ అత్యవసర వ్యవస్థ.




## కీలక పదాలు

**శరీరభాగాలు, తల, మొండెం, చేతులు, కాళ్ళు, మెడ, శ్వాసించడం, శరీర రహస్య భాగాలు, జ్ఞానేంద్రియాలు, ఆరోగ్యం, చేతులు శుభ్రపరచుకొనుట, వ్యాయామం, దివ్యాంగులు, మంచి స్పర్శ, చెడు స్పర్శ.**

## మనం ఏమి నేర్చుకున్నాం

- వివిధ పనులు చేయటానికి మన శరీర భాగాలు ఉపయోగపడతాయి.
- మన శరీరం తల, మొండెం, కాళ్ళు, చేతులు అనే మూడు భాగాలుగా విభజించబడినది.
- మనకు ఐదు జ్ఞానేంద్రియాలున్నాయి.
- మనం ఆరోగ్యంగా ఉండాలంటే మన శరీరం గురించి జాగ్రత్త అవసరం.
- దివ్యాంగుల పట్ల మనం స్నేహపూర్వకంగా ఉండాలి.
- మంచి స్పర్శ మనకు భద్రతను, సంరక్షణను కలుగజేస్తుంది.
- చెడు స్పర్శ మనకు బాధ, కోపం, భయం, సందిగ్ధతలను కలుగజేస్తుంది.
- ఏది మంచి స్పర్శ, ఏది చెడు స్పర్శ అన్నది మనం తెలుసుకొని ఉండాలి.


https://amaravathiteacher.com



## Improve Your Learning

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

C2Z5N2

### I. Conceptual Understanding.

1. Tell and write the uses of your body parts.
2. Name the parts of the body that you use to speak over the phone.
3. Write three good habits you have.

### II. Questioning and Hypothesis.

4. What will happen if you are silent when someone touch your private parts?

### III. Experiments and field observations.

5. Ravi observed his dress in the mirror and wrote his feelings.
   I look good, my dress is clean and healthy.
   Observe your dress in the mirror and write your observations as Ravi.

### IV. Information skills - Project work.

6. Observe your friends and write some good habits practised by them.

### V. Drawing pictures and model making.

7. Label the parts.



### VI. Appreciation.

8. What will you do after using toilet?

Arrange a mirror in the classroom and let children observe themselves, when they come to school, before prayer. They can share their feelings with their teacher. Children should learn to appreciate cleanliness with good dressing habits.




https://amaravathiteacher.com



## అభ్యసనం మెరుగుపరుచుకొందాం

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

F9S3N9

### I. విషయావగాహన.

1. మీ తలలోని శరీరభాగాల పేర్లు తెలియజేయండి.
2. ఫోన్ మాట్లాడడానికి ఏ శరీరభాగాలను ఉపయోగిస్తారు?
3. మీకున్న మూడు మంచి అలవాట్లు రాయండి.

### II. ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం.

4. మీ రహస్య భాగాలను ఎవరైనా తాకినప్పుడు మీరు మౌనంగా ఉంటే ఏం జరుగుతుంది?

### III. ప్రయోగాలు - క్షేత్ర పరిశీలనలు.

5. రవి తన దుస్తులు అద్దంలో గమనించి తన భావాలను ఈవిధంగా రాశాడు.
   నేను అందంగా కనపడుతున్నాను. నా దుస్తులు శుభ్రంగా, ఆరోగ్యంగా ఉన్నాయి.
   రవి లాగే మీ దుస్తులను అద్దంలో గమనించి మీ పరిశీలనలు చెప్పండి, రాయండి.

### IV. సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టులు.

6. మీ స్నేహితులను గమనించి వారు పాటిస్తున్న మంచి అలవాట్లను రాయండి.

### V. బొమ్మలు గీయడం - నమూనాలు తయారు చేయడం.

7. పక్క పటానికి భాగాల పేర్లు రాయండి.



### VI. ప్రశంస.

8. టాయిలెట్ ఉపయోగించిన తరవాత మీరు ఏమి చేయాలి?

మీ పాఠశాలలో ఒక అద్దాన్ని ఏర్పాటుచేసి ప్రార్థనా సమయానికి ముందు పిల్లలను తమని తాము అద్దంలో చూసుకోమని చెప్పాలి. వారి అనుభూతులను చెప్పమని ఉపాధ్యాయుడు అడగాలి. రోజూ తలదువ్వుకుని వచ్చిన వారిని, శుభ్రమైన దుస్తులు ధరించిన వారిని ఉపాధ్యాయుడు ప్రశంసించాలి.




https://amaravathiteacher.com

# Lesson 5

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

# Food Keeps us Fit and Healthy

H3D5E8

**Learning Outcomes**

**Pupils will be able to:**
- identify the need for food for all living things.
- recognize various foods available from plants and animals.
- know that food is essential for birds and animals.
- know the process of cooking food.

I am John, Last Sunday I had gone for a picnic with my family and neighbours to Manginapudi beach in Krishna District. We packed a variety of tasty food. We enjoyed a lot in the beach, we swam in the sea and we played games on the sea shore. I collected many types of shells. We had a delicious lunch. We ate lemon rice, curd rice, vada, upma, puffed rice (murilu), roasted corn, bajjis, sweets, papads and pongal.



John's family and their neighbours had variety of food items in the picnic. Ask your class mates what food items did they eat the previous day.


https://amaravathiteacher.com

పాఠం 5

# ఆహారం ఆరోగ్యం

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

X3W7K7

**అభ్యసన ఫలితాలు**

**విద్యార్థులకు సిద్ధించే సామర్థ్యాలు:**

- అన్ని జీవరాశులకు ఆహారం అవసరమని గుర్తిస్తారు.
- మొక్కలు, జంతువుల నుండి రకరకాల ఆహారపదార్థాలు లభిస్తాయని గుర్తిస్తారు.
- పక్షులు, జంతువులకు ఆహారం ముఖ్యమని తెలుసుకుంటారు.
- ఆహారం వండే విధానాన్ని తెలుసుకుంటారు.

నా పేరు జాన్. ఆదివారం రోజు మా ఇరుగుపొరుగుతో కలిసి కృష్ణాజిల్లాలోని మంగినపూడి బీచ్‌కు విహారయాత్రకు వెళ్ళాం. మాతోపాటు రకరకాల రుచికరమైన ఆహార పదార్థాలను తీసుకెళ్ళాం. ఆ సముద్ర తీరం (బీచ్)లో చాలా ఆనందంగా గడిపాం, సముద్రంలో ఈత కొట్టాం. సముద్ర తీరంలో ఆటలు ఆడాం. ఆల్చిప్పలు ఏరుకున్నాం. ఆ మధ్యాహ్నం రుచికరమైన ఆహారం తీసుకున్నాం. పులిహోర, పెరుగన్నం, వడ, ఉప్మా, మరమరాలు, కాల్చిన మొక్కజొన్న, బజ్జీలు, స్వీట్లు, అప్పడాలు, పొంగలి తిన్నాం.



జాన్ కుటుంబసభ్యులు, వారి ఇరుగుపొరుగు వారు రకరకాల ఆహార పదార్థాలను విహారయాత్రలో తిన్నారు. మీ మిత్రులు నిన్న ఏయే ఆహారపదార్థాలు తిన్నారో అడిగి తెలుసుకోండి.


https://amaravathiteacher.com

Now write the food items taken by you and your friends at home.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

| Name of the Student | Morning | Afternoon | Evening | Night |
|---|---|---|---|---|
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |



What is the common food consumed by everyone in the morning?

We eat different food items depending on the availability. Most of us take rice because rice is the commonly available food in our locality. Along with rice, we take milk, curd, idly, dosa, eggs etc.




## Why do we eat food?

One day, John went to a village with his father. The journey was long and they couldn't halt to have lunch. John felt hungry.

Have you ever gone to school without taking breakfast? How did you feel on that day?

If we do not take food, we cannot play, sit in the class, or work. To work, play or run, we need energy. Food gives us energy. We have to eat food to work, grow and stay alive.

John's grandfather does not want to eat rice during nights. He eats one or two fruits and drinks a glass of milk.



Do people of all age groups eat the same kind of food?


https://amaravathiteacher.com

ఇప్పుడు నీవు, నీ స్నేహితులు ఇంటి దగ్గర తీసుకునే ఆహార పదార్థాలు పట్టికలో రాయండి.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

| విద్యార్థి పేరు | ఉదయం | మధ్యాహ్నం | సాయంత్రం | రాత్రి |
|---|---|---|---|---|
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |



సాధారణంగా ప్రతి ఒక్కరూ ఉదయం పూట తీసుకునే ఆహారం ఏమిటి?

మనకు లభ్యతను బట్టి మనం రకరకాల ఆహార పదార్థాలను తింటాం. మనలో చాలా మంది వరి అన్నం తింటారు. ఎందుకంటే మన ప్రాంతంలో వరి ఎక్కువగా లభిస్తుంది కనుక. వరి అన్నంతో పాటు పాలు, పెరుగు, ఇడ్లీ, దోశ, గుడ్లు కూడా మనం తింటాం.




## మనం ఆహారం ఎందుకు తినాలి?

జాన్ ఒకరోజు వాళ్ళ నాన్న వెంట పొరుగూరు వెళ్ళాడు. చాలాసేపు ప్రయాణం చేయడం వలన మధ్యాహ్నం భోజనం చేయలేకపోయారు. జాన్‌కు చాలా ఆకలివేసింది.

నీవు ఎప్పుడైనా అల్పాహారం తినకుండా పాఠశాలకు వెళ్ళావా? ఆ రోజు నీకు ఎలా అనిపించింది?

మనం ఆహారం తీసుకోకపోతే ఆటలు ఆడలేం. తరగతిలో కూర్చోలేం, పనిచేయలేం. పని చేయడానికి, ఆటలాడటానికి, పరుగెత్తడానికి మనకు శక్తి అవసరం. ఆహారం మనకు శక్తినిస్తుంది. పని చేయడానికి, పెరగడానికి, బతకడానికి మనం ఆహారం తీసుకోవాలి.

జాన్ వాళ్ళ తాతయ్య రాత్రిపూట వరి అన్నం తినడు. ఒకటి లేదా రెండు పండ్లు తిని ఒక గ్లాసు పాలు తాగుతాడు.



అన్ని వయసుల వారు ఒకే రకమైన ఆహారాన్ని తీసుకుంటారా?


https://amaravathiteacher.com

## Food for different age groups

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

On the way from school John bought fried peanuts. He wanted to give them to his one-year old brother. Mother stopped him and said, "Tom is an infant, he cannot eat them." John went to his grandfather. He too said, he cannot chew them.



Why did mother stop John from giving peanuts to his brother?
John's grandfather eats flattened rice with milk. Why?

In infants teeth are absent. Hence they are unable to chew the food. So, they are given either milk or soft food. People who are old lose their teeth and cannot chew. They too eat soft food. So, food habits change according to age.

## Ask your elders and fill in the table

| Age | What they can eat | What they cannot eat |
|---|---|---|
| 2 Years old | | |
| 20 Years old | | |
| 80 Years old | | |

## The food we eat

We get food from plants and animals.
Look at the picture. What items can be prepared with vegetables?
(Let children tell and share their knowledge.)




https://amaravathiteacher.com

## వివిధ వయసుల వారు తీసుకునే ఆహారం

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

పాఠశాల నుండి ఇంటికి వచ్చే దారిలో జాన్ వేయించిన వేరుశనక్కాయలు కొన్నాడు. అవి ఒక సంవత్సరం వయసు ఉన్న తన తమ్ముడికి ఇవ్వాలని అనుకున్నాడు. తల్లి అతన్ని ఆపి 'టామ్ చాలా చిన్నపిల్లవాడు వాటిని తినలేడు' అంది. జాన్ వాళ్ళ తాతయ్య దగ్గరికి వెళ్ళాడు. ఆయన కూడా 'నేను వాటిని నమలలేను' అన్నాడు.



జాన్ తల్లి అతన్ని వేరుశనక్కాయలు తమ్ముడికి ఇవ్వకుండా ఎందుకు ఆపింది?

జాన్ తాతయ్య పాలల్లో అటుకులు కలిపి తింటాడు. ఎందుకు?

చిన్న పిల్లలకు దంతాలు ఉండవు. వారు ఆహారాన్ని నమలలేరు. అందుకే, వారికి పాలు లేక మెత్తని ఆహారాన్ని ఇస్తారు. వృద్ధులయినప్పుడు దంతాలు ఊడడం వలన నమలలేరు. వారు కూడా మెత్తని ఆహారాన్ని మాత్రమే తింటారు. అందువలన, ఆహారపు అలవాట్లు వయసును బట్టి మారుతూ ఉంటాయి.

## మీ పెద్ద వారిని అడిగి పట్టికలో నింపండి

| వయసు | తినగలిగేవి | తినలేనివి |
|---|---|---|
| 2 సంవత్సరాలు | | |
| 20 సంవత్సరాలు | | |
| 80 సంవత్సరాలు | | |

## మనం తినే ఆహారం

మనకు ఆహారం మొక్కలు, జంతువుల నుండి లభిస్తుంది.

ఈ చిత్రాల్ని చూడండి కూరగాయలతో ఏయే రకాల వంటకాలు తయారు చేస్తారు?

(కింది వాటి గురించి పిల్లలే తమకు తెలిసిన జ్ఞానాన్ని పంచుకుంటారు)
















https://amaravathiteacher.com

Identify the vegetables and write their names. Use the help box.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

brinjal, ladies finger, bottle gourd, cauliflower,
onion, cucumber, beetroot, bittergourd, cabbage, drumstick



This is a ________________



This is a ________________



This is a ________________



This is a ________________



This is a ________________



This is a ________________



This is a ________________



This is a ________________



This is a



This is a


https://amaravathiteacher.com

కూరగాయలు గుర్తించి వాటి పేర్లను రాయండి. హెల్ప్‌బాక్స్‌ను ఉపయోగించండి.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

వంకాయ, బెండకాయ, పొరకాయ, కాలీఫ్లవర్, ఉల్లి, కీర దోసకాయ, బీట్‌రూట్,
కాకరకాయ, క్యాబేజి, మునగకాయ



ఇది ______________



ఇది ______________



ఇది ______________



ఇది ______________



ఇది ______________



ఇది ______________



ఇది ______________



ఇది ______________



ఇది ______________



ఇది ______________



https://amaravathiteacher.com

## Food from plants

We eat different parts of plants as food. We eat leaves of some plants, stems, flowers, fruits, seeds and also the roots. Rice is the main food item in our diet. It is produced from paddy. Wheat, millets are the other food grains that we eat. We eat food grains other than paddy like pearl millet (sajjalu), little millet (samalu), finger millet (raagulu) and Italian millet (korralu).

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

Look at the following edible part of the plants.



Paddy



Wheat



Pearlmillet



Ginger



Carrot



Beetroot



Radish



Potato



**Do You Know**

We get jaggery and sugar from sugarcane.



Leafy vegetables : Talk about any leafy vegetable you eat.



The most nutrient part of the plant is leaves.
We eat different types of leaves.

Is cabbage a flower or a leaf? Ask your teacher.



Amaranthus



Drumstick leaves



Spinach



Curry leaves


https://amaravathiteacher.com

## మొక్కల నుండి ఆహారం

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

మొక్కలో వివిధ భాగాలను మనం ఆహారంగా తింటాం. కొన్ని మొక్కల ఆకులు, కాండం, పుష్పాలు, పండ్లు, విత్తనాలు, వేర్లను కూడా మనం తింటాం. అన్నం మన ఆహారంలో ప్రధానమైనది. ఇది వరి పంట నుండి లభిస్తుంది. ఇతర ధాన్యాలైన గోధుమ, చిరుధాన్యాలు ఆహారంగా తింటాం. మనం వరి కాకుండా సజ్జలు, సామలు, రాగులు, కొర్రలు మొదలగు ఆహార ధాన్యాలను ఆహారంగా తీసుకుంటాం.

**మొక్కల్లో మనం తినదగ్గ భాగాలను చూద్దాం.**



వరి



గోధుమ



సజ్జలు



అల్లం



క్యారట్



బీట్‌రూట్



ముల్లంగి



బంగాళదుంప



**మీకు తెలుసా !**

మనకు చెరకు నుండి చక్కెర, బెల్లం లభిస్తాయి.



**ఆకుకూరలు :** మీరు తిన్న ఏదైనా ఆకుకూర గురించి మాట్లాడండి.



**మొక్కలో అత్యధిక పోషకాలను కలిగే భాగం ఆకులు.**
**మనం రకరకాల ఆకులను తింటాం.**

క్యాబేజి పుష్పమా? ఆకా? మీ ఉపాధ్యాయుడిని అడిగి తెలుసుకోండి.



తోటకూర



మునగఆకులు



పాలకూర



కరివేపాకు



https://amaravathiteacher.com

We eat the flowers of banana and cauliflower. Cloves (lavanga) are the flavoured buds used as condiments. Saffron flowers are used in making special food items.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books





We love to eat the fruits like mango, orange, jackfruit, papaya, apple, banana, grapes, muskmelon and watermelon. Do all fruits taste sweet? We must eat all fruits. They give us good health.






**Do You Know**

Mushroom is a fungi which is nutritious.



Tomato and cucumber are also fruits, but we eat these as vegetables.






Which part of this fruit do we eat?


https://amaravathiteacher.com

మనం అరటి, కాలిఫ్లవర్‌ల పుష్పాలను ఆహారంగా తీసుకుంటాం. లవంగమొగ్గలను వాసననిచ్చే మసాలాలుగా వాడతారు. కుంకుమ పూలను ప్రత్యేకమైన వంటకాలు తయారు చేయడానికి ఉపయోగిస్తారు.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books





మనం మామిడి, నారింజ, పనస, బొప్పాయి, ఆపిల్, అరటి, ద్రాక్ష, కర్బూజ, పుచ్చకాయ పండ్లను చాలా ఇష్టంగా తింటాం. అన్ని పండ్లు తీయగా ఉంటాయా? మనం అన్ని పండ్లను తినాలి. అవి మంచి ఆరోగ్యాన్నిస్తాయి.






**మీకు తెలుసా !**

పుట్టగొడుగు ఒక శిలీంధ్రం. అనేక పోషకాలను కలిగి ఉంటుంది.



టమాటా, దోస కూడా పండ్లే కానీ వీటిని మనం కూరగాయలుగా ఉపయోగిస్తాం.





*ఈ పండులో ఏ భాగాన్ని మనం తింటాం?*


https://amaravathiteacher.com



Do you know where does cooking oil come from?

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

We can get oil from seeds of groundnut, sesame, mustard, sunflower and olive. Cashew, peas, cow peas and groundnuts are seeds that we eat.






Pulses like redgram, greengram, blackgram and cereals like paddy, wheat are all seeds. These seeds are used in cooking.

## Food from animals

We eat eggs and meat as our food. We drink milk. Cows, goats, buffaloes give us milk. We get different products from milk like curd, ghee, butter, cheese etc.







https://amaravathiteacher.com



వంటనూనెలు ఎక్కడి నుంచి లభిస్తాయో మీకు తెలుసా?

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

వేరుశనగ, నువ్వులు, ఆవాలు, సూర్యకాంతం, ఆలివ్ విత్తనాల నుండి మనం నూనెలు పొందగలం. జీడిపప్పు, పచ్చిబఠానీలు, జునుగులు, వేరుశనక్కాయలు విత్తనాలను మనం తింటాం.









కందులు, పెసలు, మినుములు మొదలైన పప్పు దినుసులను, వరి, గోధుమ వంటి గింజలను వంటకి ఉపయోగిస్తారు.

## జంతువుల నుండి ఆహారం

గుడ్లు, మాంసాన్ని ఆహారంగా తింటాం. పాలు తాగుతాం. ఆవులు, మేకలు, బర్రెలు మనకు పాలు ఇస్తాయి. పాల నుండి మనకు పెరుగు, నెయ్యి, వెన్న, జున్ను మొదలైనవి లభ్యమవుతాయి.









https://amaravathiteacher.com

We rear some birds like ducks and hens for eggs and meat.




For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



Can you name any food item prepared with egg?

People rear sheep, goat, pig and buffalo etc. Some eat the meat of these animals.






We also take sea animals like fish, prawns crabs and snails in food.








**Do You Know**

Bees collect nectar from flowers. They store it as honey in a comb. We get honey from honey comb.



How do you help your mother in household work?
John helps his mother to chop or cut vegetables. While cutting, he eats them directly.

## Cooked Food - Raw Food



Which vegetables can we eat directly?
Can we eat brinjal without cooking?

We cannot eat rice, meat etc. without cooking. We can eat some vegetables without cooking. For example: carrot, onion, cucumber (kheera) etc.

Write some food items that can be eaten after cooking and that can be eaten raw.

| | | | | | |
|---|---|---|---|---|---|
| Cooked | | | | | |
| Raw | | | | | |


https://amaravathiteacher.com

మనం మాంసం, గుడ్ల కొరకు కోళ్ళు, బాతులను లాంటి కొన్ని పక్షులను పెంచుకుంటాం.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



గుడ్డుతో తయారు చేసిన ఏదైనా ఆహార పదార్థం పేరు నీవు తెలుపగలవా?





ప్రజలు మేకలు, గొర్రెలు, పందులు, బర్రెలు మొదలైనవి పెంచుకుంటారు. కొంతమంది వీటి మాంసాన్ని తింటారు.









అలాగే చేపలు, రొయ్యలు, పీతలు, నత్తలు వంటి సముద్రజీవులను ఆహారంగా తీసుకుంటాం.











**మీకు తెలుసా !**

తేనెటీగలు పూల నుండి మకరందాన్ని సేకరిస్తాయి. తేనెపట్టులో మకరందాన్ని నిల్వ చేస్తాయి. తేనెపట్టు నుండి మనం తేనెను పొందుతాం.



**మీ అమ్మకు నువ్వు ఇంటి పనులలో ఏ విధంగా సహాయపడతావు?**

జాన్ వాళ్ళమ్మకు కూరగాయలను చిన్న చిన్న ముక్కలుగా తరగటంలో సహాయపడతాడు. ఆ సందర్భంలో ఆ ముక్కలను జాన్ నేరుగా తింటాడు.

## వండుకుని తినే పదార్థాలు - వండకుండా తినే పదార్థాలు



మనం ఏ కూరగాయలను నేరుగా తినగలం?
వంకాయను వండకుండా తినగలమా?

మనం బియ్యం, మాంసం మొదలైన వాటిని వండకుండా తినలేం. కొన్ని కూరగాయలను మనం వండకుండా తినవచ్చు. ఉదా: క్యారెట్, ఉల్లి, కీరదోస మొదలైనవి. కొన్ని వండి తినేవి, వండకుండా నేరుగా తినే ఆహారపదార్థాలు రాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| వండినవి | | | | | |
| వండకుండా నేరుగా తినేవి | | | | | |


https://amaravathiteacher.com

Why do we cook certain items? Because, the food gets soft and tasty. The cooked food is easily digested. Some food items do not get easily digested when they are eaten raw.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

John's mother prepared different food items by using vegetables. She prepared chutney, sambar, tomato rice and rasam using tomatoes.

Do we cook variety of food in the same way? Why?

Do you know how to cook rice?

John's mother cooked idly by steaming and papads by frying.

Ask your father or mother and fill in the table. Compare your list with your friends.

| Cooking Method | Items |
|---|---|
| Boiling | |
| Frying | |
| Roasting | |
| Steaming | |

**Let us Do**

Get the recipe of any dish you like, from your home and write it and present it in class.

## Utensils

We use utensils to cook food. A pan is used for frying, cooker for steaming and boiling and a grill for roasting.

## Activity

Identify the following pictures, and write for what purpose they are used:



_______________________________________

_______________________________________

_______________________________________



_______________________________________

_______________________________________

_______________________________________


https://amaravathiteacher.com

కొన్ని పదార్థాలను ఎందుకు వండాలి?

ఎందుకంటే వండినప్పుడు ఆ పదార్థం మెత్తగా, రుచిగా తయారవుతుంది. వండిన ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. కొన్ని ఆహారపదార్థాలను వండకుండా తింటే జీర్ణం కావు.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

జాన్ వాళ్ళ అమ్మ కూరగాయలను ఉపయోగించి రకరకాల వంటకాలను తయారు చేసింది. ఆమె టమాటాలను ఉపయోగించి చట్నీ, సాంబార్, టమాటా అన్నం, రసం తయారు చేసింది.

ఈ విధంగానే మనం రకరకాల వంటకాలు తయారుచేయగలమా? ఎందుకు?

నీకు అన్నం వండటం తెలుసా?

జాన్ వాళ్ళ అమ్మగారు ఆవిరితో ఇడ్లీలను, వేయించడం ద్వారా అప్పడాలను తయారు చేసింది.

మీ నాన్నగారిని, అమ్మను అడిగి ఈ పట్టిక నింపండి. మీ జాబితాను మీ స్నేహితుల జాబితాతో సరిపోల్చండి.

| వండే విధానం | పదార్థాలు |
|---|---|
| ఉడికించడం | |
| వేయించడం | |
| కాల్చడం | |
| ఆవిరిలో ఉడికించడం | |

## మనం చేద్దాం

మీకు ఇష్టమైన వంటకాన్ని మీ ఇంటిలో తయారుచేసే విధానాన్ని రాసుకొని వచ్చి తరగతి గదిలో ప్రదర్శించండి.

## వంట పాత్రలు

మనం వంట వండటానికి వంట పాత్రలు ఉపయోగిస్తాం. వేయంచడానికి పెనాన్ని, ఆవిరితో ఉడికించడానికి కుక్కర్‌ను, తక్కువ సెగపై కాల్చడానికి గ్రిల్‌ను ఉపయోగిస్తాం.

## కృత్యం

కింద చూపిన చిత్రాలను గుర్తించండి. అవి ఎందుకు ఉపయోగిస్తారో చెప్పండి, రాయండి.



______________________________

______________________________

______________________________



______________________________

______________________________

______________________________



https://amaravathiteacher.com



For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books









## Good food habits:

Read and tick (✓) the good food habits you have:

1. I wash my hands before and after having meal. ( )
2. I chew the food well and eat slowly. ( )
3. I do not leave food in my plate, at home and in school. ( )
4. I eat all the vegetables in the sambar. ( )
5. I eat curry leaves and coriander in the curries. ( )
6. I sit properly while eating and do not spill food from plate. ( )
7. I wash the fruits and vegetables before eating or cooking. ( )



https://amaravathiteacher.com

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books











## మంచి ఆహారపు అలవాట్లు:

మీకున్న మంచి ఆహారపు అలవాట్లకు ఎదురుగా (✓) మార్కు పెట్టండి:

1. భోజనానికి ముందు, తర్వాత చేతులు శుభ్రం చేసుకుంటాను. ( )
2. ఆహారాన్ని బాగా నమిలి, మెల్లగా తింటాను. ( )
3. ఇంట్లో, పాఠశాలలో తినేటప్పుడు నా కంచంలో ఆహారాన్ని మిగల్చను. ( )
4. సాంబారులో అన్ని కూరగాయలను నేను తింటాను. ( )
5. కూరలలో వేసిన కరివేపాకు, కొత్తిమీరలను తింటాను. ( )
6. తినేటప్పుడు సరిగా కూర్చుంటాను, కంచం చుట్టూ ఆహారం చల్లను. ( )
7. తినడానికి, వండటానికి ముందు పండ్లు, కూరగాయలను శుభ్రంగా కడుగుతాను. ( )


https://amaravathiteacher.com

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

## Think and Discuss

John's family members sit together and eat. They turn off the TV and mobile phone, while eating. Why?

## Food for birds and animals



What food do birds and animals eat? Tell and share.



John's mother dried peanuts in a plate. John saw a squirrel coming down from the guava tree in his backyard. The squirrel ate the peanuts. A crow also flew down and started to eat.

### Key words

**raw food, cooked food, digestion, healthy, recipe, habits**

### What we have learnt

- Food is essential to live and work. Birds and animals too need food.
- Different foods are needed for different age groups.
- We get food from plants and animals.
- We eat leaves, stems, flowers, fruits, seeds and roots of different plants as our food.
- We get milk, meat and eggs from animals.
- We cook different food items in different methods using different utensils.

## Improve Your Learning

### I. Conceptual Understanding.

**Answer the following questions.**

1. What will happen if we do not eat food?
2. Name the food items that can be eaten raw.
3. What is the importance of food?


https://amaravathiteacher.com



## ఆలోచించండి - చర్చించండి

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

జాన్ కుటుంబసభ్యులు అందరూ కలిసి కూర్చుని తింటారు. ఆ సమయంలో వారు టెలివిజన్, మొబైళ్ళలను ఆఫ్ చేస్తారు. ఎందుకు?

### పక్షులు, జంతువుల ఆహారం



పక్షులు, జంతువులు ఏ ఆహారాన్ని తీసుకుంటాయి? చెప్పండి. ఇతరులతో పంచుకోండి.



జాన్ వాళ్ళ అమ్మ వేరుశనగలు ఒక పళ్ళెంలో ఎండబెట్టింది. అప్పుడు ఇంటి పెరటిలోని జామచెట్టుపై నుండి ఒక ఉడుత కిందికి దిగి రావటం జాన్ చూసాడు. ఉడుత వేరుశనగలు తినడం జరిగింది. అప్పుడే ఒక కాకి ఎగురుతూ వచ్చి వాటిని తినడం ఆరంభించింది.

### కీలక పదాలు

వండని ఆహారం, వండిన ఆహారం, జీర్ణం, ఆరోగ్యకరమైన, వంటకం, తయారీ విధానం, అలవాట్లు.



### మనం ఏమి నేర్చుకున్నాం

- మనం నివసించడానికి, పనిచేయడానికి ఆహారం అవసరం. పక్షులు, జంతువులకు కూడా ఆహారం అవసరం.
- వివిధ వయసుల వారికి వివిధ రకాల ఆహారం అవసరం.
- మొక్కలు, జంతువుల నుండి మనకు ఆహారం లభిస్తుంది.
- వివిధ రకాల మొక్కల ఆకులు, కాండం, పూలు, పండ్లు, విత్తనాలు, వేర్లను ఆహారంగా ఉపయోగిస్తాం.
- జంతువుల, పక్షుల నుండి పాలు, మాంసం, గుడ్లు లభిస్తాయి.
- వివిధ రకాల ఆహారపదార్థాలను వండటానికి రకరకాల పద్ధతులను, పాత్రలను ఉపయోగిస్తాం.



### అభ్యసనం మెరుగుపరుచుకోండి

**I. విషయావగాహన.**

**ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. మనం ఆహారాన్ని తినకపోతే ఏం జరుగుతుంది?
2. వండకుండానే తినగలిగే పదార్థాల పేర్లు చెప్పండి.
3. ఆహారం ప్రాముఖ్యత ఏమిటి?


https://amaravathiteacher.com

## II. Questioning.

4. What questions would you ask your mother to prepare Pulihora?

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

K7R1J5

## III. Experiments and field observations.

5. Soak some greengram for three hours in water. Drain the water, shift the soaked seeds into a wet cloth and tie it tightly. Leave it over night. Open it the next day. What do you observe?

## IV. Information skills, Projects.

6. Prepare a list of food you get from plants and animals in your area.

| Food from Plants | Food from Animals |
|---|---|
| | |
| | |
| | |
| | |
| | |
| | |

## V. Drawing pictures and model making.

7. Draw your favourite fruits and vegetables.

## VI. Appreciation.

8. What good food habits would you suggest to your friends?
9. Write two slogans on avoiding wastage of food.


https://amaravathiteacher.com

## II. ప్రశ్నించడం.

4. పులిహోర చేయడానికి మీ అమ్మగారిని ఏయే ప్రశ్నలు అడుగుతావు?

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

M8S1H6

## III. ప్రయోగాలు - క్షేత్ర పరిశీలనలు.

5. పెసలను నీటిలో 3 గంటలు పాటు నానబెట్టండి. నీటిని పారబోసి ఈ నానబెట్టిన వాటిని తడిగుడ్డ లోకి మార్చి గట్టిగా కట్టండి. ఒక రాత్రంతా ఉంచండి. మరుసటి రోజు తెరవండి. ఏమి పరిశీలించావు?

## IV. సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టులు.

6. మీ ప్రాంతంలోని మొక్కలు, జంతువుల నుండి లభించే ఆహారపదార్థాల జాబితా తయారుచేయండి.

| మొక్కల నుంచి లభించే ఆహారం | జంతువుల నుంచి లభించే ఆహారం |
|---|---|
| | |
| | |
| | |
| | |
| | |
| | |

## V. బొమ్మలు గీయడం - నమూనాలు తయారుచేయడం.

7. మీకిష్టమైన పండ్లు, కూరగాయల బొమ్మలు గీయండి.

## VI. ప్రశంస.

8. ఏయే మంచి ఆహారపు అలవాట్లను మీ మిత్రులకు సూచిస్తావు?

9. ఆహారం వృథాను అరికట్టడానికి 2 నినాదాలు రాయండి.


https://amaravathiteacher.com

Lesson 6

# Water - The Gift from Nature

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

N6W8Q4

Learning Outcomes

**Pupils will be able to:**

- speak about water.
- know how water is used and misused and how to save water.
- know the need of water for life.
- tell about availability of water resources and causes for scarcity of water.
- tell the importance of pure water.
- follow water saving methods in their daily life.






https://amaravathiteacher.com

పాఠం 6

# నీరు - ప్రకృతి వరం

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

Q7X8N5

**విద్యార్థులకు సిద్ధించే సామర్థ్యాలు:**

- నీటి గురించి మాట్లాడగలరు.
- నీరు ఏవిధంగా వినియోగిస్తున్నారో, దుర్వినియోగమవుతుందో, నీటిని ఎలా ఆదా చేసుకోవాలో తెలుసుకుంటారు.
- జీవితంలో నీటి అవసరాన్ని తెలుసుకుంటారు.
- నీరు దొరికే ప్రదేశాలు గురించి, నీటికొరత గురించి చెప్పగలరు.
- స్వచ్ఛమైన నీటి ప్రాముఖ్యత గురించి చెప్పగలరు.
- నీటిని ఆదా చేసే పద్ధతులను నిత్యజీవితంలో పాటిస్తారు.





https://amaravathiteacher.com

Hey! I am the water drop. I fall from the clouds. I am very important to your life. Water is a gift of nature. You need water to live. Plants and animals also need water to live. You cannot live without water. You use water in many ways in your daily life. Do you know how I am used in your daily life? Walk-through with me. I will tell my story and how important I am to you.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

## Uses of water

## Activity

Let us tell how water is used in our neighbourhood.



Drinking



Bathing



Cooking



Washing Clothes



Watering



Cleaning

Water is used for many activities in our homes. In addition to this, we use water for other purposes.



https://amaravathiteacher.com

హాయ్! నేను వానచినుకును. నేను మేఘాల నుండి జారిపడతాను. మీ జీవితంలో నాకు చాలా ప్రాముఖ్యత ఉంది. ప్రకృతి ప్రసాదించిన వరమే నీరు. మీరు జీవించడానికి నీరు అవసరం. మొక్కలు, జంతువులు జీవించడానికి కూడా నీరు అవసరం. నీరు లేకుండా మీరు జీవించలేరు. మీరు నిత్యజీవితంలో నీటిని పలురకాలుగా ఉపయోగిస్తారు. మీ నిత్యజీవితంలో నేను ఎలా ఉపయోగపడుతున్నానో మీకు తెలుసా? నాతోపాటు రండి. నేను మీకు ఎంతగా ప్రాముఖ్యమో నా కథ చెబుతాను.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

## నీటి ఉపయోగాలు

### కృత్యం

పిల్లల్లారా మీ ఇరుగుపొరుగువారు నీరు ఏ విధంగా వాడుకుంటున్నారో చెప్పండి.



త్రాగడానికి



స్నానం చేయడానికి



వండటానికి



బట్టలు ఉతుక్కోవడానికి



మొక్కలను పెంచడానికి



శుభ్రం చేయడానికి

మన ఇండ్లలో చాలా రకాల పనుల కోసం మనం నీటిని ఉపయోగిస్తాం. వీటితోపాటుగా ఇతర పనులకు కూడా నీటిని ఉపయోగిస్తాం.


https://amaravathiteacher.com

Let us see the Pictures

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



Put off Fire



Agriculture



Aquaculture



Construction

You have seen some of the uses of water. Let us know how important it is to others. Farmers can grow crops only if water is available.



Have you ever seen ponds where prawns and fishes are grown?

## Sources of Water

Where does the water in your house come from?

Does everyone in your neighbourhood get water from the same source?

Water comes from different sources. Rain is the main source of water.



**Do You Know**

World Water Day is on 22nd March



https://amaravathiteacher.com

చిత్రాలను చూద్దాం

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



నిప్పు / అగ్నిని ఆర్పడానికి



వ్యవసాయం



చేపల పెంపకం



కట్టడాలు

మీరు నీటి యొక్క కొన్ని ఉపయోగాలు చూశారు. మిగతా వాటికి నీరు ఎంత అత్యవసరమో తెలుసుకుందాం. రైతులు నీరు లభ్యమైనప్పుడు మాత్రమే పంటలు పండించగలరు.



మీరు ఎప్పుడైనా చేపలు, రొయ్యలు పెంచే చెరువులు చూశారా?

## నీరు లభించే ప్రదేశాలు

మీ ఇంటికి కావాల్సిన నీరు ఎక్కడి నుంచి వస్తుంది?

మీ ఇరుగుపొరుగు వారు కూడా అదేచోట నుండి నీరు తెచ్చుకుంటారా?

నీరు వివిధ రకాల వనరులు నుండి లభిస్తుంది. నీటి ప్రధాన వనరు వర్షం.



**మీకు తెలుసా !**

మార్చి 22న 'ప్రపంచ జల దినోత్సవం'


https://amaravathiteacher.com



Oceans, rivers, lakes, streams, ponds and springs are the natural sources of water.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



Ocean



River



Lake

Dams, Wells, Tubewells, Handpumps, Canals are man-made sources of water.



Dam



Canal



Well



Hand Pump



Tubewell



Borewell

## Activity

Tick (✓) the water sources available in your village:

| Source | Tick Mark | Source | Tick Mark |
|---|---|---|---|
| 1. River | | 4. Tap water | |
| 2. Canal | | 5. Bore well | |
| 3. Well | | 6.Tank/Pond | |


https://amaravathiteacher.com



సముద్రాలు, నదులు, సరస్సులు, ప్రవాహాలు, చెరువులు, చెలమలు, నీరు దొరికే సహజమైన వనరులు.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



సముద్రం



నది



సరస్సు

ఆనకట్టలు, బావులు, గొట్టపుబావులు, చేతిపంపులు, కాలువలు మొదలైనవి మానవ నిర్మితమైన నీరు లభించే ప్రదేశాలు.



ఆనకట్ట



కాలువ



బావి



చేతిపంపు



గొట్టపుబావి



బోరుబావి

## కృత్యం

మీ గ్రామంలో లభించే నీటి వనరు దగ్గర (✓) గుర్తుపెట్టండి

| వనరు | టిక్‌మార్క్ | వనరు | టిక్‌మార్క్ |
|---|---|---|---|
| 1. నది | | 4. కుళాయి నీరు | |
| 2. కాలువ | | 5. బోరు బావి | |
| 3. బావి | | 6. ట్యాంక్/చెరువు | |


https://amaravathiteacher.com

## Scarcity of water

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books




In many villages people get water from the village well. Some people walk very far to get water for their daily use. The wells and ponds dry up during summer and the water level in the bore wells also get decreased. In some places people wait for the water- tanker or public tap water.





https://amaravathiteacher.com

## నీటి కొరత

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books




చాలా గ్రామాల్లో ప్రజలు బావుల నుంచి నీరు తెచ్చుకుంటారు. కొంతమంది రోజువారీ అవసరాలకు నీటిని చాలాదూరం వెళ్ళి తెచ్చుకుంటుంటారు. బావులు, చెరువులు వేసవికాలంలో ఎండిపోతాయి మరియు బోరుబావుల్లో నీటి మట్టం కూడా బాగా తగ్గిపోతుంది. కొన్ని ప్రాంతాలలో ప్రజలు నీటి ట్యాంకర్ల కొరకు, వీధి కుళాయిల్లో వచ్చే నీటికోసం ఎదురుచూస్తుంటారు.




https://amaravathiteacher.com



## Think and Discuss

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

Kamali's father said that three parts of the earth is covered with water. We have so much of water on the earth. But her aunt says that there is shortage of water. We should save water. If we waste water the way we do right now, we will have no water to drink one day. Think why.



Can you drink water directly from all the available sources?

## Protected water

We can see water around us but we do not drink it directly from all the sources. It may be polluted due to different activities.

Let us observe these pictures. What are they doing?



Water gets polluted due to human activities. We have to drink pure water. Government is providing pure water under the safe drinking water scheme to all the people. Do not drink unsafe water.



Do not use unsealed or water stored in bottles and packets for a long time.

The water we drink should be clean and germs free. The most common way to purify water is boiling. We should boil water and cool it before drinking. We can also purify water by using water filters and water purifiers. Water should be stored in clean and closed containers.


https://amaravathiteacher.com



## ఆలోచించండి - చర్చించండి

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

కమలి వాళ్ళనాన్న "భూభాగం 3వంతులు నీటితో నిండి ఉంది. చాలా నీరు మనకు ఈ భూమిపై లభిస్తుంది" అన్నాడు. కానీ వాళ్ళ అత్తమ్మ మనకు నీటి కొరత ఉంది, నీరు ఆదా చేయాల్సిన అవసరం ఉంది అని చెప్పింది. ప్రస్తుతం మనం నీటిని వృథా చేస్తున్న విధంగానే వృథాచేస్తూ పోతే ఏదో ఒకరోజు తాగటానికి కూడా నీరు దొరకని పరిస్థితి వస్తుంది అంది. ఎందుకో ఆలోచించండి?



మనకు లభించే నీటి వనరుల నుండి నీటిని నేరుగా తాగగలమా?

## సురక్షిత నీరు

మన చుట్టూ ఉన్న నీటిని చూడగలం. కాని నీరు లభించే ప్రదేశాల నుండి నీటిని నేరుగా తాగలేం. ఆ నీరు రకరకాల చర్యల ద్వారా కలుషితమై ఉంటుంది.

కింది చిత్రాలను గమనించండి అందులో వారు ఏం చేస్తున్నారో గమనించండి.



మానవులు చేసే వివిధ రకాల పనుల ద్వారా నీరు కలుషితమవుతుంది. మనం స్వచ్ఛమైన నీరు తాగాలి. ప్రభుత్వం సురక్షితమైన మంచినీరు పథకం ద్వారా స్వచ్ఛమైన నీటిని ప్రజలకు అందిస్తుంది. సురక్షితం కాని నీటిని తాగవద్దు.



సీలు వేయని లేక సీసాలలో, ప్యాకెట్‌లలో చాలాకాలం నిల్వ ఉండే నీటిని ఉపయోగించవద్దు.

మనం తాగే నీరు శుభ్రంగాను, సూక్ష్మజీవులు లేకుండా ఉండాలి. నీటిని శుద్ధి చేయడానికి అత్యంత సాధారణ పద్ధతి మరిగించడం. తాగే ముందు కాచి చల్లార్చాలి. నీటిని శుద్ధిచేసే సాధనాలు, నీటి వడపోత సాధనాల ద్వారా కూడా నీటిని శుద్ధి చేయవచ్చు. నీటిని శుభ్రమైన మూత ఉండే పాత్రలలోనే నిల్వచేయాలి.



https://amaravathiteacher.com



Till date, we heard about an assembly bell, class bell and break bell. But now AP Govt has introduced a special bell that rings three times a day, that is **'Waterbell'** which aims at encouraging students to drink sufficient water during the day to stay hydrated and fit.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



Most of us use water bottles to drink water.

Why should we clean water bottles frequently? Because, disease causing germs may develop in the bottle. If we use such bottles or vessels we may fall sick. So, water bottle should be cleaned with salt water regularly.

## Activity

Observe and do the process of cleaning a bottle.

Put a pinch of salt in the water bottle, pour some warm water and clean it with a bottle brush.





## Wastage of water



My dear children, I want to say something important. Water is very precious. Please do not waste water. Do you know what happens if you waste water?

Let us observe the following pictures.









### Think and Discuss

How is water being wasted in your surroundings? How can you help? What should be done to stop wastage of water?


https://amaravathiteacher.com



ఇప్పటివరకు మనం ప్రార్థన గంట, తరగతి పీరియడ్ గంట, విరామపు గంట విని ఉంటాం. కానీ ప్రస్తుతం మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఒక ప్రత్యేకమైన గంటను పరిచయం చేశారు. అదే **"నీటిగంట"** ఇది రోజుకు 3సార్లు మోగుతుంది. దీని ఉద్దేశ్యం విద్యార్థులను తగినంతనీరు తాగేలా చేయడమే. తద్వారా విద్యార్థులు నిర్జలీకరణకు గురికాకుండా చూడటం, ఆరోగ్యంగా ఉండటం.



For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

మనలో చాలామంది నీరు తాగడానికి వాటర్ బాటిళ్ళు వాడతారు.

మనం ఎందుకు తరచుగా వాటర్ బాటిళ్లను కడగాలి? ఎందుకంటే రోగకారకక్రిములు ఆ బాటిల్స్‌లో వృద్ధి చెందవచ్చు. అటువంటి బాటిళ్లు లేక పాత్రలు వాడినట్లయితే మనం అనారోగ్యానికి గురవుతాం. అందుకే నీటి బాటిళ్లను తరచుగా ఉప్పునీటితో శుభ్రపరచాలి.

## కృత్యం

నీటి బాటిళ్లను కడిగే విధానాన్ని పరిశీలించి అదేవిధంగా మీరు చేయండి.
నీటి బాటిళ్లు తీసుకొని అందులో చిటికెడు ఉప్పువేయండి, కొన్ని వేడి నీళ్ళుపోసి చిత్రంలో చూపినట్లుగా బ్రష్‌తో శుభ్రం చేయండి.





## నీటి వృథా



పిల్లలూ మీకు ఇంకో ముఖ్యమైన విషయాన్ని చెప్పాలనుకుంటున్నాను. నీరు చాలా విలువైనది. నీటిని వృథా చేయకండి. నీటిని వృథా చేస్తే ఏం జరుగుతుందో మీకు తెలుసా?

కింది చిత్రాలను గమనిద్దాం.









## ఆలోచించండి - చర్చించండి

మీ పరిసరాల్లో నీరు ఏ విధంగా వృథా అవుతుంది? నువ్వు ఏ విధంగా సహాయపడగలవు? నీరు వృథా చేయకుండా నిరోధించాలంటే ఏం చేయాలి?



https://amaravathiteacher.com

## How to save water?

Ramu's family follows some steps at home to save water.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



- Uses small glass to drink water.
- Washes fruits and vegetables in a bowl of water and not under running tap water.
- Never allows water to overflow from the bucket.
- Turns off the taps immediately after using water for brushing, washing clothes, taking bath etc.
- Checks the pipes for leaks.
- Turns off the motor when the tank is full.
- Create awareness not to waste water.
- Put up slogans not to waste water.
- They will not allow water to overflow.
- They will turn off the tap before water overflows from the vessel.

### Key words

**water resources, protected water, irrigation, stored water, scarcity, water tanker, aquaculture, agriculture**

### What we have learnt

- We use water in many ways in our day today life.
- Rain is the main source of water.
- Oceans, rivers, lakes, streams, ponds and springs are natural sources of water.
- Dams, wells, tubewells, hand pumps and canals are man-made sources of water.
- Water gets polluted due to human activities.
- We have to drink clean water only.
- We should not waste water.

### Improve Your Learning

## I. Conceptual Understanding (Tell and write).

**Answer the following questions.**

1. What are the uses of water in our daily life?
2. What happens if there is no water?


https://amaravathiteacher.com

## నీటిని ఎలా ఆదా చేయాలి?



రాము వాళ్ళ కుటుంబం వారి ఇంటిలో నీటిని ఆదాచేయటానికి కొన్ని పద్ధతులు పాటిస్తున్నారు.

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

- తాగటానికి చిన్న గ్లాసును ఉపయోగిస్తారు.
- ఒక పాత్రలో నీరు పోసి పండ్లు, కూరగాయలు కడుగుతారు. పారే కుళాయి నీటి కింద కడిగి నీటిని వృథా చేయరు.
- బకెట్ నిండి నీరు పొర్లిపోయేలా చేయరు.
- దంతాలు శుభ్రం చేసుకొనేటప్పుడు, దుస్తులు ఉతికేటప్పుడు, స్నానం చేసేటప్పుడు నీరు వాడిన వెంటనే కుళాయి కట్టేస్తారు.
- గొట్టాలు, సాకెట్‌లు కారకుండా ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తుంటారు.
- నీటి ట్యాంకులు నిండిన వెంటనే విద్యుత్ మోటర్ ఆపివేస్తుంటారు.
- నీటిని వృథా చేయవద్దని అవగాహన కలిగిస్తారు.
- నీటిని వృథా చేయకూడదని నినాదాలు రాసి ప్రదర్శిస్తారు.
- నీరు పాత్రలపై నుండి పొర్లిపోనివ్వరు.
- పాత్రలపై నుండి నీరు పొర్లిపోక ముందే కుళాయి ఆపేస్తారు.

### కీలక పదాలు

**నీటి వనరులు, సురక్షిత నీరు, నీటి పారుదల, నిల్వచేసిన నీరు, నీటి కొరత, నీటి ట్యాంకరు, చేపల పెంపకం, వ్యవసాయం.**

### మనం ఏమి నేర్చుకున్నాం ?

- మనం రోజువారీ జీవనంలో నీటిని ఎన్నో రకాలుగా ఉపయోగిస్తాం.
- వర్షం ప్రధాన నీటి వనరు.
- సముద్రాలు, నదులు, సరస్సులు, సెలయేళ్ళు, చెరువులు, ఊటబావులు నీటికి సహజ వనరులు.
- ఆనకట్టలు, బావులు, గొట్టపు బావులు, బోరుపంపులు, కాలువలు మానవ నిర్మిత నీటివనరులు.
- మానవుని చర్యల వలన నీరు కాలుష్యమవుతుంది.
- మనం శుభ్రమైన నీటిని మాత్రమే తాగాలి.
- నీటిని వృథా చేయరాదు.

### అభ్యసనం మెరుగుపరుచుకోండి

## I. విషయావగాహన

**ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. నిత్య జీవితంలో నీటి ఉపయోగాలు తెలుపండి?
2. నీరు లేకపోతే ఏం జరుగుతుంది?



https://amaravathiteacher.com

3. Give few examples of water resources.
4. How can you save water?

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

W2S2Y7

## II. Questioning.

5. What questions would you ask your parents to know about the water sources in the olden days?

## III. Experiments and field observations.

6. Visit a protected fresh water scheme in your village and observe how water is supplied and the steps taken to supply. Say / write

## IV. Information skills - Project work.

7. Collect information from your friends about how they save water?

| Name of the Friend | Source of Water | Water Saving Methods |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |
| | | |

## V. Drawing pictures and model making.

8. Draw a picture of a bottle brush and say how to use it.

## VI. Appreciation.

9. One day Devi was going to her friend's house to play. On the way she saw some children wasting water at a bore pump.
What might have Devi told them? What would you do if you were there?


https://amaravathiteacher.com

3. నీరు లభించే వనరులకు కొన్ని ఉదాహరణలివ్వండి.

4. మీరు నీటిని ఎలా ఆదా చేస్తారు?

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

L4F5C5

## II. ప్రశ్నించడం.

5. పాత రోజుల్లో ఉండే నీటి వనరుల గురించి మీ తల్లిదండ్రులను ఏయే ప్రశ్నలు అడుగుతావు?

## III. ప్రయోగాలు - క్షేత్ర పరిశీలనలు.

6. మీ గ్రామంలో రక్షితనీటి సరఫరా పథకం కేంద్రాన్ని సందర్శించి ఏయే పద్ధతుల ద్వారా నీరు సరఫరా చేస్తున్నారో పరిశీలించండి. నీటిని సరఫరా చేయడానికి తీసుకునే దశలను చెప్పండి, రాయండి.

## IV. సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టులు.

7. మీ స్నేహితులు నీటిని ఎలా ఆదా చేస్తున్నారో వారి నుండి సమాచారాన్ని సేకరించండి?

| స్నేహితుని పేరు | నీరు లభించే వనరు | నీటి ఆదా పద్ధతి |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |
| | | |

## బొమ్మలు గీయడం - నమూనాలు తయారుచేయడం.

8. బాటిల్ బ్రష్ చిత్రాన్ని గీయండి? దీనిని ఎలా ఉపయోగిస్తారో చెప్పండి?

## VI. ప్రశంస.

9. ఒకరోజు దేవి తన స్నేహితుల ఇంటికి ఆడుకోవడానికి బయలుదేరింది. దారిలో కొంతమంది పిల్లలు బోరుపంపు దగ్గర నీటిని వృథా చేస్తుండటం గమనించింది.
దేవి వారితో ఏం చెప్పి ఉంటుందని నీవు అనుకుంటున్నావు? ఆ స్థానంలో నీవే ఉంటే ఏం చేస్తావు?


https://amaravathiteacher.com

For All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

## FUNDAMENTAL DUTIES

**Fundamental duties: It shall be the duty of every citizen of India-**

(a) to abide by the Constitution and respect its ideals and institutions, the National Flag and the National Anthem;

(b) to cherish and follow the noble ideals which inspired our national struggle for freedom;

(c) to uphold and protect the sovereignty, unity and integrity of India;

(d) to defend the country and render national service when called upon to do so;

(e) to promote harmony and the spirit of common brotherhood amongst all the people of India transcending religious, linguistic and regional or sectional diversities; to renounce practices derogatory to the dignity of women;

(f) to value and preserve the rich heritage of our composite culture;

(g) to protect and improve the natural environment including forests, lakes, rivers and wild life, and to have compassion for living creatures;

(h) to develop the scientific temper, humanism and the spirit of inquiry and reform;

(i) to safeguard public property and to abjure violence.

(j) to strive towards excellence in all spheres of individual and collective activity so that the nation constantly rises to higher levels of endeavour and achievement;

(k) who is a parent or guardian, to provide opportunities for education to his child or, as the case may be ward between the age of six and fourteen years;

- **Constitution of India,**
Part IV A (Article 51 A)

## Right of Children to Free and Compulsory Education (RTE) Act, 2009

The RTE Act provides for the right of children to free and Compulsory Education to every child in the age group of 6 – 14 years which came into force from 1st April 2010 in Andhra Pradesh.

**Important provisions of RTE Act**

- Ensure availability of schools within the reach of the children.
- Improve School infrastructure facilities.
- Enroll children in the class appropriate to his / her age.
- Children have a right to receive special training in order to be at par with other children.
- Providing appropriate facilities for the education of children with special needs on par with other children.
- No child shall be liable to pay any kind of fee or charges or expenses which may prevent him or her from pursuing and completing the elementary education. No test for admitting the children in schools.
- No removal of name and repetition of the child in the same class.
- No child admitted in a school shall be held back in any class or expel from school till the completion of elementary education.
- No child shall be subjected to physical punishment or mental harassment.
- Admission shall not be denied or delayed on the ground that the transfer and other certificates have not been provided on time.
- Eligible candidates alone shall be appointed as teachers.
- The teaching learning process and evaluation procedures shall promote achievement of appropriate competencies.
- No board examinations shall be conducted to the children till the completion of elementary education.
- Children can continue in the schools even after 14 years until completion of elementary education.
- No discrimination and related practices towards children belonging to backward and marginalized communities.
- The curriculum and evaluation procedures must be in conformity with the values enshrined in the constitution and make the child free of fear and anxiety and help the child to express views freely.


https://amaravathiteacher.com